సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం
3-1-2018



ప్రకృతి వ్యవసాయానికి సిద్ధం చేసిన నారుమడి

ప్రకృతికి ప్రోత్సాహం ఏదీ!

- సదస్సులతో సరిపెడుతున్న సర్కార్
- ప్రత్యేక విభాగం ఏర్పాటైనా ముందుకు సాగని ప్రకృతి సేద్యం
- ఏటా 2 లక్షల టన్నుల రసాయన ఎరువుల వాడకం

నెల్లూరు (సెంట్రల్): ప్రకృతి సేద్యం వల్ల రైతులు, వినియోగదారులతోపాటు పర్యావరణానికి సైతం ఎంతో మేలు కలుగుతుందని చెబుతున్న అధికారులు రైతులను ఆ దిశగా రైతులను కార్యోన్ముఖుల్ని చేయడంలో ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేకపోతున్నారు. ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహకాలు రైతులకు అందించకపోవడంతో ఈ దుస్థితి తలెత్తింది. అధికారులు అడపాదడపా సదస్సులు నిర్వహిస్తూ.. రైతులు ప్రకృతి సేద్యం వైపు మళ్లాలని రైతులకు సూచిస్తున్నారు. అందుకు అవసరమైన వనరులను సమకూర్చడంలో విఫలమవుతున్నారు. సబ్సిడీతో కూడిన ప్రోత్సాహకాలు ఇస్తే ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపుతారని.. అలాంటివేమీ లేకుండా నాలుగు మాటలు చెప్పి రావడం వల్ల ప్రయోజనం ఏమీ ఉండదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

ప్రత్యేక విభాగం ఏర్పాటైనా..

జిల్లా రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించాలనే ఉద్దేశంతో రెండేళ్ల క్రితం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలను రాబట్టలేక పోయారు. ప్రకృతి సేద్యానికి అవసరమైన దేశీయ విత్తనాలు, పంటకు వినియోగించే కషాయాలు, జీవన ఎరువులు వంటివి రైతులు తయారు చేసుకోలేని పరిస్థితి ఉంది. వాటిని ప్రభుత్వమే చేయించి సబ్సిడీపై సరఫరా చేస్తే అధిక శాతం రైతులు ఆ సేద్యం వైపు మళ్లే అవకాశం ఉంటుంది. గత ఏడాది దాదాపు 3,500 మంది రైతులు

- మిగతా 2లో..

దొరవారిసత్రం మండలం మీజూరు వద్ద అధికారులను గ్రామసభకు రానివ్వకుండా రోడ్డుపై బైఠాయించిన రైతులు



నిరసనలు.. నిలదీతలు

- జన్మభూమి గ్రామసభల్లో అవే సమస్యలు
- అనంత సాగరం, మీజూరు గ్రామాల్లో బహిష్కరణ
- పింఛన్లపై స్పష్టత నిల్
- మొదటి రోజే రసాభాస

సాక్షి ప్రతినిధి, నెల్లూరు:

అడుగడుగునా నిరసనలు.. నిలదీతలు.. బహిష్కరణల నడుమ జన్మభూమి–మా ఊరు కార్యక్రమాలు ఆరంభమయ్యాయి. అన్నిచోట్లా రేషన్ కార్డులు, పింఛన్ల కోసం ఆక్రందనలే వినిపించాయి. ఒకచోట అధికారులు గైర్హాజరయ్యారని, మరోచోట చెక్ డ్యామ్ నిర్మించలేదని గ్రామసభలను బహిష్కరించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. మొత్తంగా మొదటి రోజు జన్మభూమి సభలు గందరగోళం, అధికారుల పాట్లు, అరుపులు, కేకల నడుమ కొనసాగాయి. వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కలెక్టర్ రేవు ముత్యాలరాజు వెంకటాచలం మండలం సర్వేపల్లి గ్రామసభలో పాల్గొన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ప్రకాశం జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాలకు హాజరయ్యారు.

అవే సమస్యలు

జిల్లాలో గడచిన నాలుగు విడతల జన్మభూమి గ్రామసభల్లో పింఛన్ల కోసం 2 లక్షలు, రేషన్ కార్డుల కోసం 1.50 లక్షల రేషన్ కార్డులకు దరఖాస్తులు అందాయి. నామమాత్రంగానే మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో గత నెలలో స్పెషల్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీటిలోనూ పింఛన్లు మొదలుకొని దీపం గ్యాస్ కనెక్షన్ల వరకు మొత్తం 91 వేల దరఖాస్తులు అందాయి. వీటిలో పింఛన్ల కోసం 21 వేలు, రేషన్ కార్డుల కోసం 34,500 దరఖాస్తులు ఉన్నాయి. ఈ క్రమంలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమం ద్వారా జిల్లాలో 38 వేల పింఛన్లు, 13,700 రేషన్ కార్డులు ఇస్తామని కలెక్టర్ ప్రకటించారు. అయితే ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో మార్గదర్శకాలు రాకపోవటంతో అధికారుల్లో కొంత డైలామా నెలకొంది. దీంతో మొదటి రోజు జిల్లాలో అనేక చోట్ల మొక్కుబడిగా ప్రసంగాలకు పరిమితమై సభల్ని నిర్వహించారు. అధికార పార్టీ నేతల జోక్యం అధికమయ్యాయి. మంజూరైన పింఛన్లు, రేషన్‌కార్డుల్లో వాటాలు కోరవటంతో అధికారులు కొంత గందరగోళంలో పడ్డారు.

అధికారులు రాలేదని బహిష్కరణ

అనంతసాగరం మండలం వరికుంటపాడులో జన్మభూమి సభకు రెవెన్యూ అధికారులు రాలేదని గ్రామస్తులు సభను బహిష్కరించి నిరసన తెలిపారు. గ్రామంలో రెవెన్యూపరంగా సమస్యలు అధికంగా ఉండటం, గత

- మిగతా 2లో..

చిచ్చర పిడుగులు వచ్చేశారు



రాష్ట్రస్థాయి వైజ్ఞానిక గణిత, పర్యావరణ ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నెల్లూరు సుబేదార్ పేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులపాటు సైన్స్‌ఫేర్ నిర్వహిస్తారు. రాష్ట్రం నలుమూలల నుంచి 468 మంది విద్యార్థులు 234 నమూనాలను ప్రదర్శిస్తారు. మదినిండా దేశభక్తిని నింపుకుని వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనేందుకు మంగళవారం సాయంత్రం విద్యార్థులు తరలివస్తున్న దృశ్యమిది.

- 2లో

‘ప్రకృతి’కి ప్రోత్సాహం ఏదీ!

▶మొదటి పేజీ తరువాయి

ప్రకృతి సేద్యం వైపు మొగ్గు చూపారని అధికారులు చెబుతుండగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 3 వేలకు తగ్గినట్టు సమాచారం.

2 లక్షల టన్నుల ఎరువుల వినియోగం

జిల్లాలో ఏటా పంటల నిమిత్తం దాదాపు 2 లక్షల టన్నుల ఎరువులు వినియోగిస్తున్నారు. ప్రకృతి సేద్యం అభివృద్ధి చెందితే.. ఎరువులు, పురుగు మందుల అమ్మకాలు గణనీయంగా పడిపోతాయి. ఈ నేపథ్యంలో వాటి తయారీదారుల నుంచి వస్తున్న ఒత్తిడి వల్ల రైతులకు సబ్సిడీపై జీవన ఎరువులు, ఇతర కషాయాలను ఇవ్వడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

అవగాహన కల్పిస్తున్నాం

ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. జీవన ఎరువుల తయారీ తదితర అంశాలపైనా అవగాహన కల్పిస్తున్నాం.

– బి.చంద్రనాయక్, జేడీ, వ్యవసాయ శాఖ

సహకారం లేదు



ప్రకృతి సేద్యం చేయాలనే ఆసక్తి ఉంది. కానీ.. అవసరమైన వనరుల తయారీ విధానం కష్టతరంగా ఉంది. ప్రభుత్వం సబ్సిడీపై పంపిణీ చేస్తే రైతులు ప్రకృతి వ్యవసాయమే చేపడతారు. ప్రభుత్వం ప్రోత్సాహం లేకపోవడంతో అతి కష్టంపై చేయాల్సి వస్తోంది.

– కె. మురళినాయుడు, రైతు, అంబాపురం, కొత్తూరు

మెడికల్ అధికారిపై ఆరోపణలు

■సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న దృశ్యాలు

నెల్లూరు(క్రైం): కృష్ణపట్నం పోర్టు మెడికల్ ఆఫీసర్ ఆమరేంద్రరెడ్డిపై సోషల్ మీడియాలో ఆరోపణలు గుప్పుమంటున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా విదేశీ నౌకల్లోకి తనిఖీలకు వెళ్లిన సమయంలో వివిధ వస్తువుల్ని తెచ్చుకోవటం, కొందరితో మద్యం తీసుకుంటూ ఉంటున్న వీడియోలు సోషల్ మీడియాలోనూ, వాట్సప్ గ్రూప్‌ల్లోనూ హల్‌చల్ చేస్తున్నాయి. వరిగొండ పీహెచ్‌సీ డాక్టర్ ఆమరేంద్రనాథ్‌రెడ్డి స్థానిక పీహెచ్‌సీతో పాటు డిప్యుటేషన్‌పై పోర్టులోనూ పనిచేస్తున్నారు. ఈ క్రమంలో అయన షిప్‌ల్లోకి వెళ్లి వస్తువులు తీసుకుంటున్న, మద్యం సేవిస్తున్న దృశ్యాలతో ఉన్న వీడియోలను డీఎంహెచ్‌ఓ వరసుందరరావు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ పూనం మాలకొండయ్య కు గుర్తుతెలియని వ్యక్తులు పంపారు. వైద్యుల మధ్య పోస్టింగ్‌ల విషయంలో బేధాభిప్రాయాలు ఉండటంతో తరచూ ఇలాంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నట్లు తెలుస్తోంది.



నేటి నుంచి రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్

■మూడు రోజులపాటు నిర్వహణ
■234 నమూనాల ప్రదర్శన
■ఏర్పాట్లు పూర్తి



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఈఓ శామ్యూల్, అధికారులు

నెల్లూరు (టౌన్):

పండిట్ నెహ్రూ రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక గణిత, పర్యావరణ ప్రదర్శన ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు జరగనుంది. స్థానిక సుబేదార్‌పేటలోని సెయింట్‌జాన్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో వేదికను ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 468 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు 234 నమూనాలను ప్రదర్శించనున్నారు. 11 జిల్లాల నుంచి 198 నమూనాలకు మంగళవారం సాయంత్రానికి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం నుంచి ఇప్పటికి రిజిస్ట్రేషన్ చేసుకోలేదు. ఒక్కో జిల్లా నుంచి 18 ఎగ్జిబిట్స్‌ను ప్రదర్శించనున్నారు. వ్యక్తిగత (స్టూడెంట్)–6, గ్రూపు పరంగా (ఇద్దరు విద్యార్థులు)–6, ఉపాధ్యాయుల ఎగ్జిబిట్స్–6 కలిపి మొత్తం 18 నమూనాలను ప్రదర్శించనున్నారు. సుస్థిరాభివృద్ధికి నూతన ఆవిష్కరణ అను ప్రధానాంశానికి అనుబంధంగా ఆరు ఉప అంశాలుకు చెందిన నమూనాలను సైన్స్‌ఫేర్‌లో ప్రదర్శించనున్నారు.

ఏర్పాట్లు పూర్తి

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు సంబంధించి ఏర్పాట్లును ఇప్పటికే పూర్తి చేశారు. స్థానిక సెయింట్‌జాన్స్ స్కూల్‌లో డీఈఓ కె.శామ్యూల్ ఏర్పాట్లును పర్యవేక్షించారు. సెయింట్ జోసెఫ్ స్కూల్లో బాలురకు, సెయింట్ జాన్స్ స్కూల్లో బాలికలకు భోజన, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సెయింట్‌జాన్స్ స్కూల్ మైదానంలో వేదికను సిద్ధం చేసి ఎండ తగలకుండా టెంట్‌ను ఏర్పాటు చేశారు. సైన్స్‌ఫేర్‌ను రాష్ట్ర విద్యాశాఖమంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించనున్నారు. జిల్లా మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, పొంగూరు నారాయణతో పాటు కలెక్టర్ ముత్యాలరాజు, జేసీ ఇంతియాజ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించారు. ప్రదర్శన ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు జరగనుంది. అనంతరం విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేయనున్నారు. ఈనెల 7వ తేదీ నుంచి హైదరాబాద్‌లో దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శనకు రాష్ట్రం నుంచి 20 వ్యక్తిగత, 15 గ్రూపు, 15 ఉపాధ్యాయ నమూనాలను పంపనున్నారు.

15 కమిటీల ఏర్పాటు

సైన్స్‌ఫేర్ సజావుగా సాగేందుకు, పర్యవేక్షించేందుకు 15 కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీలో 150 మంది ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ విద్యార్థులను నియమించారు. అదేవిధంగా ఉత్తమ నమూనాలను ఎంపిక చేసేందుకు యూనివర్సిటీ, డిగ్రీ కళాశాలల నుంచి నిష్ణాతులైన అధ్యాపకులను నియమించారు. ఈ నెల 4వ తేదీ జిల్లా వ్యాప్తం గా ఆయా స్కూల్స్ నుంచి సైన్స్ టీచర్లు సైన్స్‌ఫేర్‌కు హాజరుకానున్నారు. విద్యార్థులకు డిజిటల్ ట్రాన్సాక్షన్ మీద సెమినార్ నిర్వహించనున్నారు. రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌కు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను అనుమతించనున్నారు. ఈ నెల 3న రూరల్ ప్రాంతంలోని 42 ప్రభుత్వ పాఠశాలలు, 1 నుంచి 60 వరకు ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులను సైన్స్‌ఫేర్‌కు అనుమతించనున్నారు. ఈనెల 4న గూడూరు డివిజన్‌కు సంబంధించి ప్రభుత్వ పాఠశాలలు, మున్సిపాల్టీ పాఠశాలలు, 61 నుంచి 120 వరకు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను అనుమతించనున్నారు. 5న కావలి డివిజన్‌కు సంబంధించి ప్రభుత్వ పాఠశాలలు, 121 నుంచి 180 వరకు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను అనుమతిస్తారు.

సైన్స్‌ఫేర్‌కు తరలివస్తున్న విద్యార్థులు

రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌కు ఇతర జిల్లాల నుంచి విద్యార్థులు ఉపాధ్యాయులు లగేజీలతో జిల్లాకు తరలివచ్చారు. ఇప్పటికే వారికి స్థానిక సుబేదార్‌పేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో బాలికలకు, సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో బాలురుకు వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సైన్స్‌ఫేర్‌కు సంబంధించిన గేయంతో కూడిన సీడీని డీఈఓ శామ్యూల్ ఆవిష్కరించారు.

తొలిసారిగా రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్

జిల్లాలో తొలిసారిగా రాష్ట్ర స్థాయి సైన్స్‌ఫేర్‌ను నిర్వహిస్తున్నాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహిస్తాం. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశాం. ఇతర జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం.

–కె.శామ్యూల్, డీఈఓ





తరలి వచ్చిన ఇతర జిల్లాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

నిరసనలు.. నిలదీతలు

▶మొదటి పేజీ తరువాయి



వరికుంటపాడులో వెలవెలబోయిన గ్రామసభ

జన్మభూమి సభల్లో తీసుకున్న దరఖాస్తులను పరిష్కరించకపోవటంతో గ్రామస్తులు ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండు చోట్ల సభ జరగకపోవటం, అనేకచోట్ల కార్పొరేటర్లు, కౌన్సిలర్లు బాయ్‌కాట్ చేయటంతో సభలు మొక్కుబడిగా సాగాయి. దొరవారి సత్రం మండలం మీజూరులో చెక్ డ్యామ్ నిర్వహించటం లేదన్న ఆవేదనతో రైతులు జన్మభూమి సభలకు అధికారులను రానివ్వకుండా గ్రామ శివారులో అడ్డుకొని నిరసన తెలిపారు. తోటపల్లి గూడూరులో గ్రామసభకు హాజరైన బైరపోగు రామమ్మ అనే వృద్ధురాలు అధికారుల ఎదుట కన్నీటి పర్యంతమైంది. గడచిన మూడేళ్లలో తాను 29సార్లు దరఖాస్తు చేసినా పింఛను ఇవ్వలేదని వాపోయింది. నెల్లూరు నగరంలోని 41వ డివిజన్‌లో సభను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ రూప్‌కుమార్ యాదవ్, కార్పొరేటర్ గోగుల ప్రసాద్ బహిష్కరించారు. వెంకటగిరి పట్టణంలోని బంగారుపేటలో అన్ని అర్హతలు ఉన్నా రాజకీయ కారణాలతో పింఛన్లు మంజూరు చేయకపోవటంపై చేనేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలి మండలం తాళ్లపాలెంలో తాగునీరు ఇవ్వటం లేదని గ్రామస్తులు నిరసన తెలిపారు. కావలి 1వ వార్డులో టీడీపీ కౌన్సిలర్ పులి రజనీ జన్మభూమి సభను బహిష్కరించారు.

రేషన్ ఇవ్వట్లేదయ్యా



మాకు రేషన్ కార్డు ఉన్నా బియ్యం ఇవ్వట్లేదయ్యా. ఎన్నిసార్లు అర్జీలిచ్చానా పట్టించుకోవట్లేదు. మేం కూలీ పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాం.

– సోకా లక్ష్మీనరసమ్మ, వరికుంటపాడు

అడుగుతామని రావట్లేదు



మా గ్రామంలో రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయి. అధికారులు పట్టించుకోవడం లేదు. సభలో అడుగుతామని వాళ్లు మొహం చాటేశారు.

– బోయిళ్ల రవీంద్రారెడ్డి, వరికుంటపాడు

కొత్త సంవత్సరం.. దొంగల బీభత్సం

- మూడు ఇళ్లల్లో చోరీలు
- రూ.5 లక్షల నగదు, 70 సవర్ల బంగారం అపహరణ
- ఇళ్లను పరిశీలించిన డీఎస్పీ రాంబాబు
- వరుస చోరీలతో భయాందోళనలో గ్రామస్తులు


బాధితుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ రాంబాబు


చోరీ జరిగిన ఇంటిలో వేలి ముద్రలు పరిశీలిస్తున్న దృశ్యం

మనుబోలు: కొత్త సంవత్సరం ప్రారంభం రోజే.. దొంగలు తమ పనితనాన్ని ప్రదర్శించారు. మనుబోలు పడమటి వీధిలో సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మూడు ఇళ్లల్లో చోరీలకు పాల్పడి బీభత్సం సృష్టించారు. సుమారు 70 సవర్ల బంగారు నగలు, రూ.5 లక్షల నగదును అపహరించారు. బాధితుల కథనం మేరకు.. మనుబోలు పడమటి వీధి రామమందిరం సమీపంలో ఉంటున్న బొమ్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి అలియాస్ ఈశ్వరయ్య తన పాత ఇంటి పక్కనే కొత్తగా ఇల్లు కట్టుకున్నాడు. ఇటీవలే గృహ ప్రవేశం చేశారు. పాత ఇంటిలో ఉన్న బీరువాను మంచి రోజు చూసుకుని తీసుకెళ్దామని అక్కడే ఉంచేశాడు. సోమవారం రాత్రి కుటుంబ సభ్యులంతా రోజులాగే కొత్త ఇంటిలో నిద్రించారు. తెల్లారి లేచి చూసే సరికి పాత ఇంటి తలుపు తాళం, ఇంటిలోని బీరువాను పగులగొట్టి ఉంది. వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. సుమారు 50 సవర్ల బంగారు నగలు, రూ.2.35 లక్షల నగదు ఛోరీ జరిగినట్లు బాధితులు వాపోయారు. వీరి ఇంటి ఎదురుగానే ఉంటున్న బొమ్మిరెడ్డి కోటేశ్వరరెడ్డి ఇంటికి తాళం వేసి భార్య, అమ్మ, నాన్నలతో కలిసి పైఫ్లోర్‌లో నిద్రించారు. రాత్రి 2:30 గంటల సమయంలో కోటేశ్వర్‌రెడ్డి మూత్ర విసర్జనకు వెళ్లేందుకు తలుపు తీయబోగా బయట తలుపునకు గొళ్లెం పెట్టి ఉండటాన్ని గమనించారు. అనుమానం వచ్చి పక్కింటిలోనే ఉన్న సోదరుడికి ఫోన్ చేశాడు. అతను కింద ఫ్లోర్‌లో తలుపులు తీసున్నాయని చెప్పాడు. తలుపులు, బీరువా పగులగొట్టి ఉన్నాయి. బీరువాలో ఉన్న 3 సవర్ల బంగారు నగలు, రూ.15 వేలు నగదు కనిపించలేదని తెలిపారు. చోరీ జరిగిన రెండు ఇళ్లకు 50 అడుగుల దూరంలో వీధి చివర ఓ గడ్డపార పడేసి ఉంది. అలాగే ఇదే వీధిలో ఉన్న బొమ్మిరెడ్డి శంకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి బంధువుల వద్దకు వెళ్లారు. ఇంటి డోర్ లాక్ పగులగొట్టిన దొంగలు లోపల ఉన్న బీరువాను పగుల గొట్టి నగదు, నగలు దోచుకెళ్లారు. రూ.2.30 లక్షల నగదు, సుమారు 15 సవర్లకు పైగా బంగారం దొంగలు దోచుకెళ్లినట్లు బాధితుడు శంకర్‌రెడ్డి తెలిపారు. రూ.50 వేల విలువ చేసే వెండి వస్తువులు కూడా పోయాయని తెలిపారు. వీటితోపాటు హరిజనవాడకు చెందిన భత్సల వెంకయ్య ఇంటి తాళాలు పగులగొట్టిన దొంగలు బీరువాలో ఏమీ లేకపోవడంతో వెళ్లిపోయారు. సమాచారమందుకున్న ఎస్సై శ్రీనివాసులురెడ్డి తన సిబ్బందితో కలిసి చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించారు. క్లూస్ టీం మూడు ఇళ్లలో వేలి ముద్రలు సేకరించారు. గూడూరు డీఎస్పీ రాంబాబు, సీఐలు సుబ్బారావు, అక్కేశ్వరరావు చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించి బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ఊరికి 2కి.మీ దూరంలో చోరీ చేసిన ఇళ్ల నుంచి తీసుకెళ్లిన హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న ఐడీ కార్డులు, పర్సులు, షాలువా, ఓ కత్తి, సెంట్రింగ్ రాడ్ పడేసి కనిపించాయి. కొన్ని నెలలుగా మండల కేంద్రంలో వరుసగా జరుగుతున్న చోరీలతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.



ఇంటిలో చిందరవందరగా పడిఉన్న వస్తువులు

విషజ్వరంతో యువకుడి మృతి


మృతుడు ప్రసన్న కుమార్(ఫైల్)

చిట్టమూరు: చిట్టమూరు దళితవాడకు చెందిన పామల ప్రసన్నకుమార్(24) అనే యువకుడు విష జ్వరంతో మంగళవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్ మూడు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధ పడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం జ్వరం ఎక్కువ కావడంతో నెల్లూరులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. అయితే అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి తెల్లరక్త కణాలు శాతం కనిష్ట స్థాయికి పడిపోవడంతో చెన్నైకు తీసుకెళ్లాలని సూచించారు. పరిస్థితి విషమించడంతో ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు మాత్రం డెంగీతో చనిపోయాడని తెలిపారు. ప్రసన్నకుమార్‌కు వివాహం అయి 32 రోజులు మాత్రమే అయిందని గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

బావిలో యువకుడి మృతదేహం


బావిలో వేలాడుతున్న వెంకటరమణ మృతదేహం

గూడూరు: గూడూరు రైల్వేస్టేషన్ ఆవరణలో ఉన్న బావిలో ఓ యువకుడి మృతదేహం మంగళవారం కన్పించింది. నిత్యం రద్దీగా ఉండే రైల్వేస్టేషన్‌లో ఇలాంటి ఘటన జరగడం వాటర్‌వర్క్స్ సిబ్బంది నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తోంది. స్టేషన్ ఆవరణలో ఉన్న బావిపై గ్రిల్స్‌తో కప్పు వేసినా కొన్ని చోట్ల వాటిని తీసివేయడంతో ప్రమాదకరంగా ఉంది. ఒకటో పట్టణ పోలీసుల వివరాల మేరకు కడప జిల్లా రాయచోటికి చెందిన తమ్మిశెట్టి వెంకటరమణ(32) అనే యువకుడు 20 ఏళ్లుగా న్యూస్ పేపర్లు అమ్ముకుంటూ, రైళ్లల్లో యాచిస్తూ జీవనం సాగిస్తుండేవాడు. మతిస్థిమితం సరిగా లేకపోవడంతో మోటారు కేబుల్ వైరును మెడకు చుట్టుకుని సోమవారం రాత్రి బావిలో దూకి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి, ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

నలుగురు జూదరుల అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): నగరంలోని కొండాయపాలెం నక్కలగుంటలో మంగళవారం రాత్రి ఓ పేకాట కేంద్రంపై ఐదోనగర పోలీసులు దాడి చేశారు. పేకాటాడుతున్న నలుగురు జూదరులను అదుపులోకి తీసుకొని వారి నుంచి సుమారు రూ. 6వేల నగదును స్వాధీనం చేసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు.

14 మంది 'ఎర్ర' దొంగల అరెస్ట్

రూ.50 లక్షల విలువైన ఎర్ర చందనం దుంగలు స్వాధీనం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఓఎస్‌డీ విఠలేశ్వర్

నెల్లూరు (క్రైమ్): జిల్లాలో అక్రమంగా ఎర్రచందనం తరలిస్తున్న 14 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.50 లక్షల విలువైన ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. క్రైం ఓఎస్‌డీ టీపీ విఠలేశ్వర్ మంగళవారం ఈ మేరకు వివరాలను వెల్లడించారు. స్మగ్లర్లు కొంతకాలంగా రాపూరు, ఉదయగిరి, సోమశిలలోని వెలిగొండ అటవీ ప్రాంతంలో ఎర్ర చందనం చెట్లను నరికి చెన్నైకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి వాటిని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దీనిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా పెట్టారు. మంగళవారం ఉదయగిరి, సోమశిల పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో స్మగ్లర్లు పోలీసులపై తిరగబడి తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ప్రతిఘటించిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 554 కేజీల బరువైన 33 ఎర్రచందనం దుంగలను, 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేశారు. వీరిలో ఆరుగురు వైఎస్సార్ జిల్లాకు చెందిన వారు కాగా మిగిలిన వారు నెల్లూరు జిల్లాకు చెందిన వారని క్రైం ఓఎస్‌డీ తెలిపారు.

ఎర్ర స్మగ్లర్లపై నిఘా

వెలిగొండ అటవీ ప్రాంతం నుంచి విలువైన ఎర్ర సంపదను విదేశాలకు తరలించి సొమ్ము చేసుకొంటున్న ఎర్ర స్మగ్లర్లపై నిఘా ఉంచామని క్రైం ఓఎస్‌డీ టి.పి. విఠలేశ్వర్ వెల్లడించారు. అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నియంత్రిస్తామని పేర్కొన్నారు. స్థానిక ఉమేష్‌చంద్రా మెమోరియల్ కాన్ఫరెన్స్‌హాల్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఆదేశాల మేరకు కొంతకాలంగా ఎర్రచందనం స్మగ్లర్లు, అందుకు సహకరిస్తున్న వ్యక్తులపై కొరడా ఝుళిపిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎర్రస్మగ్లర్లు, కూలీల జాబితాను తయారుచేసి దాడులు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 35 ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు నమోదు చేసి అంతర్రాష్ట్ర, జాతీయ, రాష్ట్ర, స్థానిక స్మగ్లర్లైన 482 మందిని అరెస్ట్‌చేసి రూ.16.50 కోట్ల విలువైన ఎర్ర దుంగలను స్వాధీనం చేసుకొన్నట్లు వివరించారు. 45 వాహనాలను సీజ్‌చేసినట్లు తెలిపారు. వెలిగొండ అటవీ ప్రాంతంలో కూంబింగ్, ఏరియా డామినేషన్ నిర్వహిస్తున్నామన్నారు. సరిహద్దు ప్రాంత ప్రజలు తమ ప్రాంతాల్లో ఎక్కడైన ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతున్నా, ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు గమనిస్తే 9390777727 వాట్సప్ నంబరుకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకొంటామని చెప్పారు. సమాచారం ఇచ్చే వక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ సమావేశంలో రాపూరు, ఉదయగిరి, సోమశిల ఎస్‌ఐలు బి.లక్ష్మణరావు, ఎన్.ప్రభాకర్, బి.జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యం



మేషం: వ్యయ ప్రయాసలు. బంధువులతో మాటపట్టింపులు. దేవాలయాలు సందర్శిస్తారు. అనుకోని ఖర్చులు. వృత్తి, వ్యాపారాలలో ఇబ్బందులు.

వృషభం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. మిత్రుల నుంచి ధనలాభం. విలువైన వస్తువులు సేకరిస్తారు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. పనుల్లో జాప్యం జరగవచ్చు. కష్టపడ్డా ఫలితం ఉండదు. కుటుంబ సభ్యులతో విభేదాలు రావచ్చు. వ్యాపార, ఉద్యోగాలు మందకొడిగా సాగే అవకాశం ఉంది.

కర్కాటకం: విద్యార్థులకు అనుకూల సమాచారం. విందువినోదాలు. కార్యసిద్ధి. పరిచయాలు పెరుగుతాయి. వ్యాపారాలలో ఊహించని లాభాలు. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: మిత్రులతో కలహాలు. కొత్త రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ పరుస్తాయి.

కన్య: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. శుభవార్తలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: సన్నిహితులతో వివాదాలుసర్దుబాటు కాగలవు. ఆర్థికాభివృద్ధి. పనుల్లో పురోగతి. శుభకార్యాలకు హాజరవుతారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృశ్చికం: ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాధారణంగా ఉంటాయి.

ధనుస్సు: మిత్రులతో మాటపట్టింపులు. శ్రమాధిక్యం. పనులు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

మకరం: ఇంటాబయటా అనుకూలం. కొత్త విషయాలు తెలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగులు సమర్థత చాటుకుంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి.

కుంభం: వ్యవహారాలలో విజయం. ఆహ్వానాలు రాగలవు. ఆస్తి వివాదాల నుంచి విముక్తి. సంఘంలో గౌరవం. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొత్త అవకాశాలు.

మీనం: మిత్రులతో కలహాలు. దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిడులు. ఆలయాల సందర్శన. వ్యాపారులకు ఒత్తిళ్లు. ఉద్యోగులు పనిభారంతో సతమతమవుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

రెరా చట్టం.. స్థిరాస్థి కొనుగోలుదారులకు వరం



సాక్షి, నెల్లూరు: ఏదైనా వెంచర్‌లో ప్లాట్ బుక్ చేసుకుంటే నిర్మాణదారు మనకు ఎప్పుడు అప్పగిస్తాడో తెలియదు. ఒక వేళ డబ్బు తీసుకుని మనకు ఇంటిని సరైన సమయానికి అప్పగించక పోయినా ఏమీ చేయలేని పరిస్థితి. తీసుకున్న బ్యాంకు రుణంపై వడ్డీ పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో కేంద్రం ఇటీవల కొత్తగా రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) చట్టాన్ని తీసుకువచ్చింది.

నియంత్రణ అధికారుల వద్ద నమోదు

ఈ చట్ట ప్రకారం చేపడుతున్న ప్రాజెక్టులను, ఇప్పటికీ కంప్లీషన్ సర్టిఫికెట్(సీసీ)అందుకోని ప్రాజెక్టులను, కొత్త ప్రాజెక్టులను నియంత్రణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలి. దీంతో నిర్మాణ రంగంలోని బిల్డర్లు చేసే మోసాల నుంచి కొగుగోలుదార్లను రక్షించవచ్చు. ఇంతకు ముందు కోర్టు కేసులు, వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించి మాత్రమే వినియోగదారులు తమకు రావాల్సిన డబ్బును రాబట్టుకునేందుకు వీలుండేది. ఇకపై ఈ ప్రయాసలకు కాస్త విముక్తి కలుగుతుంది.

రెరా చట్టంలోని కీలక ప్రతిపాదనలు

బిల్డర్లు తాము చేపట్టిన ప్రాజెక్టుల కోసం ఒక ప్రత్యేక(ఎస్క్రో) ఖాతాను నిర్వహించాల్సి ఉంటుంది. పెట్టుబడిదారుల, కొనుగోలుదారుల నుంచి సేకరించిన డబ్బులో 70 శాతం అదే ఖాతాలో ఉండాల్సిందే. ఈ సొమ్మంతా ప్రాజెక్టు నిర్మాణానికి, భూమి కొనుగోలుకు వెచ్చించాల్సిఉంటుంది. ఒక్క ప్లాట్ అమ్మిన తర్వాత దాని నిర్మాణంలో ఏమైనా మార్పులు చేయాల్సి వస్తే తప్పనిసరిగా బిల్డర్ కొనుగోలుదారు నుంచి రాతపూర్వక అనుమతి తీసుకోవాలి. దీంతో మధ్యలోనే మళ్లీ ధరలు పెంచే అవకాశం ఉండదు.

ప్రతి దశా ప్రాజెక్ట్ కిందే

ఈ చట్టం ప్రకారం భవన నిర్మాణంలోని ప్రతి దశా ప్రత్యేక ప్రాజెక్టు కింద లెక్క. ప్రతి దశకూ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ దశలను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుంది.

సమాచారం అందుబాటులో..

ప్రతి బిల్డర్ ప్రాజెక్టు ప్లాన్, లేఅవుట్, ప్రభుత్వ అనుమతులు, ప్రాజెక్టు నిర్మించే భూమిపై హక్కు, ప్రస్తుత స్థితిగతులు, ప్రాజెక్టు ఉప కాంట్రాక్టర్ల వివరాలు, ఎప్పటి లోపు పూర్తవుతుందనే వివరాలను ఆయా రాష్ట్రాల నియంత్రణ సంస్థలకు సమర్పించాలి. ప్లాట్ కొనుగోలుకు ముందే కొనుగోలుదారులు ఈ వివరాలను ఆయా సంస్థల నుంచి ఎప్పుడైనా తెలుసుకునే వీలుంటుంది.

నిర్మాణదారులకు జైలు, జరిమానా

రెరా చట్టం కింద ఏర్పాటు చేసిన అప్పీలేట్ ట్రెబ్యునల్ ఇచ్చే ఆదేశాలను పాటించి తీరాలి. లేనిపక్షంలో 3 సంవత్సరాల వరకూ జైలుశిక్ష అనుభవించాలి. అక్కడ కేసు తీవ్రతను బట్టి జరిమానా సైతం ఉండొచ్చు. అలాగే ఈ చట్టం ప్రకారం కొనుగోలుదారుడికి ప్లాట్ చేతికందిన ఏడాది సమయం వరకూ తలెత్తే నిర్మాణలోపాలను సరిదిద్దే బాధ్యత బిల్డర్ తీసుకోవాల్సిఉంటుంది.

బుకింగ్ సొమ్ము ఇలా..

కొంత మంది బిల్డర్లు పూర్తి నిర్మాణ ఖర్చులో 10 శాతం కన్నా ఎక్కువ సొమ్మును బుకింగ్ కోసం అడుగుతారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అమ్మకపు ఒప్పందం తర్వాత జరుగుతోంది. కానీ రెరా చట్టం ప్రకారం ప్రమోటర్లు 10 శాతం కన్నా ఎక్కువ సొమ్మును డిమాండ్ చేయకూడదు. మొదట సేల్ అగ్రిమెంట్‌ను కుదుర్చుకోవాల్సిందే. అలాగే ప్రాజెక్టు నిర్మాణంలో ఆలస్యం జరిగితే బ్యాంకు రుణం మీద వడ్డీ కట్టాల్సిన బాధ్యత నిర్మాణదారుపై పడుతుంది. దీంతో వినియోగదారునికి వడ్డీ భారం తగ్గుతుంది.

సమాజ సేవకులకు ఘన సన్మానం



కమలమ్మను సన్మానిస్తున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని శ్రీఅన్నదేవుల గోవిందరెడ్డి సరస్వతీ సమాజంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి వివిధ రంగాలకు చెందిన సమాజ సేవకులను ఘనంగా సన్మానించారు. విశ్రాంత జాయింట్ డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఎ.కమలమ్మ, గానరత్న పాటూరు శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. సమాజానికి కమలమ్మ, పాటూరు శ్రీనివాసు సేవా నిరతిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షుడు కె.గోపాలరెడ్డి, కార్యదర్శి కేఎస్‌ఆర్ ఆంజనేయులు, కోశాధికారి కె.శ్రీనివాసులు, లైబ్రేరియన్ జీఆర్ సుబ్రహ్మణ్యం, సభ్యులు నాగరాజారావు తదితరులు పాల్గొన్నారు.

సోమశిలలో 38.069 టీఎంసీల నీరు నిల్వ

సోమశిల: సోమశిల జలాశయంలో మంగళవారం సాయంత్రానికి 38.069 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయానికి పైతట్టు ప్రాంతాల నుంచి 420 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. జలాశయం నుంచి డెల్టాకు 2300, ఉత్తర కాలువకు 450, దక్షిణ కాలువకు 450 వంతున నీరు విడుదల చేస్తున్నారు. జలాశయంలో 93.692 మీటర్ల మట్టం నమోదైంది. సగటున 114 క్యూసెక్కుల నీరు ఆవిరిరూపంలో వృథా అవుతోంది.

కండలేరులో 16,981 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారానికి 16.981 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు కండలేరు జలాశయం ఈఈ కృష్ణకుమార్ తెలిపారు. సాగు, తాగునీటికి సత్యసాయిగంగ కాలువ ద్వారా 2000 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 150 క్యూసెక్కులు, మొదటి బ్రాంచ్ కాలువకు 50 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్‌కు 170 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 180 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 31.5°/ కనిష్టం: 22.5°

నేడు
తేలికపాటి గాలులు వీస్తాయి.
ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది.
ఉదయం ఆహ్లాదకరంగా ఉంటుంది.
గరిష్టం 33 డి.సె. కనిష్టం 23 డి.సె.

గురువారం
చిరుగాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. ఉదయం వాతావరణం వేడిగా ఉంటుంది.
గరిష్టం 33 డి.సె.కనిష్టం 22 డి.సె.

శుక్రవారం
తేలికపాటి గాలులు వీస్తాయి.
ఉదయం ఆహ్లాదంగా ఉంటుంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం 33 డి.సె. కనిష్టం 23 డి.సె.

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – 05 ఖాళీ ఉన్నాయి.
రూ.100 గదులు – 20 ఖాళీ ఉన్నాయి.
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

నెల్లూరు బులియన్

బంగారం	
ఒక గ్రాము	రూ.2,816
సవర	రూ.22,528
వెండి కిలో	రూ.41,800
గ్రాము రిటైల్ ధర	రూ.41.80

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	₹ 98
లేయర్	₹ 56
బ్రాయిలర్ చికెన్	₹160
స్కిన్‌లెస్ చికెన్	₹ 188
లేయర్ చికెన్	₹ 95

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	550	900	200
గూడూరు	600-800	900-1800	300-600

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో ఓ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాలు, తమిళనాడు, కేరళల్లోని దక్షిణ తీర ప్రాంతాల్లో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. ఉత్తర, వాయవ్య భారతం, తూర్పు రాష్ట్రాలు, ఢిల్లీలో దట్టమైన నుంచి అతి దట్టమైన పొగ మంచు ఆవరించి ఉంటుంది. వాయవ్య భారతంలో చలిగాలులు వేచే అవకాశం ఉంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
33.0°/15.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	17.7	08.4
కోల్‌కతా	24.8	15.0
బెంగళూరు	29.0	17.8
ముంబై	28.7	14.1
చెన్నై	30.6	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	33.2/17.3	విజయవాడ	30.2/20.0
గుంటూరు	33.0/15.2	వరంగల్	30.1/16.0
కర్నూలు	32.5/18.7	ఆదిలాబాద్	30.1/07.4
మహబూబ్‌నగర్	32.3/18.0	ఏలూరు	29.8/20.9
కడప	32.2/18.0	రాజమండ్రి	29.8/20.9
ఒంగోలు	31.6/22.1	తాడేపల్లిగూడెం	29.8/20.9
నెల్లూరు	31.5/22.5	కాకినాడ	29.7/21.5
మెదక్	31.3/12.0	హైదరాబాద్	29.6/15.8
చిత్తూరు	31.2/18.4	రంగారెడ్డి	29.6/15.8
తిరుపతి	31.2/18.4	నల్లగొండ	29.4/15.0
ఖమ్మం	31.0/14.4	విశాఖపట్నం	29.0/21.4
నిజామాబాద్	30.9/14.8	శ్రీకాకుళం	27.0/17.5
కరీంనగర్	30.5/13.3	విజయనగరం	27.0/17.5

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పాండు
ఉ.09.30 కొడుకు
మ.12.00 అన్నయ్య
సా.06.00 నాయకుడు
రా.09.00 శ్రీరామ్



మూవీస్ నౌ
ఉ.08.55 థోర్
మ.01.35 ద మాస్క్
మ.03.15 డై అనదర్ డే
సా.05.30 ఫైనల్ డెస్టినేషన్ 3
రా.09.00 రష్ అవర్ 3



హెచ్‌బీవో
ఉ.06.00 మునిచ్
ఉ.08.47 ద అకౌంటెంట్
మ.01.47 టవర్ ఆఫ్ డెత్
సా.05.01 ఐరన్ మ్యాన్
రా.09.00 సూసైడ్ స్క్వాడ్



స్టార్ మూవీస్
ఉ.08.16 ద వోల్వరిన్
ఉ.10.40 జూటాపియా
మ.12.38 ప్రిడేటర్
సా.04.43 కుంగ్‌ఫు పాండా 3
రా.09.00 స్పైడర్-మ్యాన్



మా మూవీస్
ఉ.07.00 రామదండు
ఉ.09.00 ఎస్.పి.పరశురాం
మ.12.00 మొదటి సినిమా
సా.06.00 నువ్వు లేక నేను లేను
రా.09.00 మన్మథ



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.30 దిల్‌దార్: ద ఆర్య
ఉ.11.28 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2
రా.11.54 త్రిపుర

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సిటీ - 99492 63138 సెంట్రల్ - 80088 95007 పొగతోట - 94415 23048 స్టోన్‌హౌస్‌పేట- 93471 06165 బృందావనం - 90303 48021 క్రైమ్ - 94939 49370



నేషనల్ గ్రీన్ కోర్ క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు (టౌన్): సుబేదార్‌పేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో మంగళవారం నేషనల్ గ్రీన్ కోర్ క్యాలెండర్‌ను డీఈఓ శామ్యూల్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా కో ఆర్డినేటర్ రామారావు మాట్లాడారు. జిల్లాలోని 250 పాఠశాలల్లో గ్రీన్ కోర్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, ప్రతి పాఠశాలకు కేంద్రం నుంచి రూ.ఐదు వేల నిధులను సంబంధిత ప్రధానోపాధ్యాయుల ఖాతాలో జమ చేయనున్నామని చెప్పారు. ఫారెస్ట్ ఎన్విరాన్‌మెంట్ అవగాహన కార్యక్రమాలు, పచ్చదనం, ప్రతి పాఠశాలకు రెండు డస్ట్‌బిన్లు, తదితర కార్యక్రమాలను అమలు చేయనున్నామని వెలడించారు. డిప్యూటీ డీఈఓ షా అహ్మద్, నేషనల్ గ్రీన్ కోర్ సభ్యులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ఘాట్ నిర్మాణం పూర్తి



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మేయర్

నెల్లూరు సిటీ: మైపాడుగేట్ వద్ద తెప్పోత్సవానికి సంబంధించిన ఘాట్ నిర్మాణాన్ని సంక్రాంతిలోపు పూర్తి చేస్తామని మేయర్ అజీజ్ పేర్కొన్నారు. నగరంలోని మైపాడు గేట్ వద్ద ఘాట్ నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. మైపాడు గేట్ వద్ద ఏటా నిర్వహించే తెప్పోత్సవానికి నగర నలుమూలల నుంచి హాజరవుతారని, వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రూ.45 లక్షలతో ఘాట్‌ను నిర్మిస్తున్నామన్నారు. కార్పొరేషన్ కమిషనర్ అలీంబాషా, ఇంజినీరింగ్ ఎస్ఈ రవికృష్ణంరాజు, కార్పొరేటర్లు మామిడాల మధు, కిన్నెర ప్రసాద్, పొత్తూరు శైలజ, నాయకుడు షంషుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు టాలెంట్ టెస్ట్‌లో 'యూఎన్నార్' ప్రతిభ



నెల్లూరు (టౌన్): నేషనల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు టాలెంట్ టెస్ట్ – 2017లో యూఎన్నార్ స్కూల్ విద్యార్థి భువన శంకరగుప్తా జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంక్‌ను సాధించాడని కరస్పాండెంట్ నరసారెడ్డి తెలిపారు. రామచంద్రాపురంలోని యూఎన్నార్ స్కూల్లో విద్యార్థిని మంగళవారం అభినందించారు.

పేదల జీవితాలను ఛిద్రం చేయొద్దు

- ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న ఇళ్లను ఉన్నట్లుండి ఖాళీ చేయాలని ఆదేశిస్తూ పేదల జీవితాలను ఛిద్రంచేయొద్దని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మన ఎమ్మెల్యే మన ఇంటికి కార్యక్రమంలో భాగంగా 95వ రోజు ఉమ్మారెడ్డిగుంట ఎన్జీఓ కాలనీలో ప్రజాబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. 21వ డివిజన్ ఇన్‌చార్జి చేజర్ల మహేష్ ఇంట్లో సోమవారం రాత్రి బస చేసిన ఎమ్మెల్యే ఉదయం స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. రైల్వేట్రాక్ పొడవునా నివాసం ఉంటున్న ఉమ్మారెడ్డి గుంట, బీవీనగర్ ప్రాంతాల్లోని వారు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ప్రత్యామ్నాయం చూపకుండా ఖాళీ చేయాలంటున్నారని, ఎక్కడికి పోవాలో తెలియడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటూ కూలీ పనులతో జీవనం సాగిస్తున్నారని, ఉన్నట్లుండి వెళ్లమంటే వీరి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. సాలుచింతలలో బాధితుల కష్టాలను చూస్తున్నామని, ఈ ప్రాంతంలో ఇలాంటి పరిస్థితి రాకుండా చూడాలని అధికారులను కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు మెయిళ్ల గౌరి, నాయకులు మెయిళ్ల సురేష్‌రెడ్డి, చేజర్ల మహేష్, కృష్ణమోహన్‌రెడ్డి, కొండారెడ్డి, రాజారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంగళ్‌రెడ్డి, శేషారెడ్డి, అమీర్‌జాన్, దైవాదీనం, సుబ్బారావు, సురేష్, మునేంద్ర, మధురెడ్డి, బుజ్జన్న, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు

నెల్లూరు(దర్గామిట్ట): నాయీబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో సీనియర్లను కలుపుకొని పర్యటిస్తామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరణికోట లక్ష్మీనారాయణ తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. డిసెంబర్ 19న విజయవాడలో జరిగిన నాయీబ్రాహ్మణ సంఘ రెండో కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఏఎస్ఎన్ మూర్తి, తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి కిన్నెర మాలకొండయ్య ఆధ్వర్యంలో నాయీబ్రాహ్మణ కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని చెప్పారు. నెల్లూరు జిల్లా కన్వీనర్‌గా కిన్నెర శ్రీనివాసులు, రాష్ట్ర వర్కింగ్ ప్రధాన కార్యదర్శిగా గువ్వాడి వేణుబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వల్లూరు సురేష్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కారుమంచి కాంతారావు, సహాయ కార్యదర్శిగా వల్లూరు మహేంద్ర, నెల్లూరు రూరల్ అధ్యక్షుడిగా కిన్నెర వెంకటేశ్వర్లు, నెల్లూరు రూరల్ కార్యదర్శిగా ఏడుకొండలు, తదితరులను నియమించామని చెప్పారు.

క్రైస్తవుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం



మాట్లాడుతున్న యేసురత్నం, తదితరులు

నెల్లూరు(దర్గామిట్ట): క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోందని క్రైస్తవుల సంరక్షణ పునరుద్ధరణ సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు మైనంపాటి యేసురత్నం తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. క్రైస్తవులపై దాడులు జరుగుతున్నాయని, కారకులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. క్రైస్తవుల భద్రత, సంరక్షణ కోసం రాజ్యాంగపరమైన హక్కులను కాపాడేందుకు సీసీఆర్ సంస్థ పనిచేస్తోందన్నారు. నెల్లూరు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ డేవిడ్ దయాసాగర్, టీడీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఊరందూరు సురేంద్రబాబు, చంద్రశేఖర్, ఐజయ్య, హృదయ్‌కుమార్, జాషువా, కొండయ్య పాల్గొన్నారు.

స్పాస్టిక్స్ సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలు



నెల్లూరు(బారకాసు): మద్రాస్ బస్టాండ్ సమీపంలోని రెడ్‌క్రాస్ రక్తనిధి ప్రాంగణంలో గల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మాగుంట సుబ్బరామిరెడ్డి స్పాస్టిక్స్ సెంటర్‌లో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్యూర్ స్మైల్స్ అధినేత పర్వీన్ తన మిత్ర బృందంతో కలిసి బుద్ధిమాంద్యం పిల్లలతో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. విద్యార్థులకు అన్నదానం చేశారు. రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, స్పాస్టిక్స్ సెంటర్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, చిరంజీవి ఐ బ్యాంక్ అధ్యక్షుడు సుధీర్, సభ్యులు జ్యోత్స్న, దుర్గాప్రసాద్, ప్రిన్సిపల్ గురునాథం, వైస్ ప్రిన్సిపల్ మాధురి, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివముక్కోటి



నెల్లూరు(బృందావనం): ధనుర్మాస ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని మూలాపేటలోని భువనేశ్వరీ సమేత మూలస్థానేశ్వరాలయంలో శివముక్కోటిని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు బాలాజీశర్మ, శ్రీరామకవచం కోటేశ్వరశర్మ, శ్రీశైలం భార్గవ శర్మ, ధూర్జటి వేణుగోపాలశర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారు శివకామసుందరి అలంకారంలో, స్వామివారు శ్రీనటరాజస్వామివారి అలంకారంలో దర్శనమిచ్చారు. రాత్రికి స్వామివారి ప్రాకారోత్సవం, పేట ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా దేవిశెట్టి వెంకటసుబ్బయ్య కుటుంబసభ్యులు వ్యవహరించారు.

లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు రూరల్: నరసింహకొండలో వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన క్యాలెండర్‌ను మాజీ మంత్రి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి నగరంలోని మినీబైపాస్‌రోడ్డులో గల తన నివాసంలో మంగళవారం ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్ మలినేని వెంకటేశ్వరరావు, విజయా డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, టీడీపీ నేతలు చిరమన శ్రీనివాసులురెడ్డి, మేకల మధు, స్వర్ణా వెంకయ్య, హరిబాబు యాదవ్, హరిశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ కేన్సర్ ఆస్పత్రిని తరలించొద్దు

నెల్లూరు(బారకాసు): నెల్లూరులోనే ప్రాంతీయ కేన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని సీపీఎం రూరల్ కమిటీ కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ప్రాంతీయ కేన్సర్ వైద్య కేంద్రాన్ని నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.45 కోట్లను విశాఖపట్నం తరలించకుండా ఇక్కడే వినియోగించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదుట ధర్నా నిర్వహించారు. నెల్లూరులోనే ప్రాంతీయ కేన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తే సీటీ, ఎమ్మారై, తదితర అత్యాధునిక పరికరాల ద్వారా మెరుగైన వైద్యం, శస్త్రచికిత్సలు వ్యాధిగ్రస్తులకు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

జగనన్న రాకతో స్వర్ణయుగం

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి



విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి

చేజర్ల: ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా జిల్లాకు వస్తున్నారని, రాష్ట్ర ప్రజలు కూడా త్వరలో స్వర్ణయుగం చూస్తారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి గౌతమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పుట్టంనాయుడుపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని, ఇప్పటి వరకు రాయలసీమ జిల్లాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. జగన్‌కు లభిస్తున్న ప్రజాదరణ చూసి చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. జిల్లాల్లో ఈ నెల 20వ తేదీ పైన పాదయాత్ర ఉండవచ్చునని, రూట్ మ్యాప్, విధి విధానాలపై ఈ నెల 5న నెల్లూరుజిల్లా కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగే యువభేరిలో చర్చిస్తామని తెలిపారు. భగవంతుడు, ప్రజల ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యే రోజులు అతి సమీపంలోనే ఉన్నాయని అన్నారు. విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచే జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం వైపు రాష్ట్ర ప్రజలు చూస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో నవరత్నాలతో పాటు మరిన్ని పథకాలు మ్యానిఫెస్టోలో చేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మి సిద్దులునాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఇ.నారసింహారెడ్డి, మండల కన్వీనర్ టి.విజయభాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.జయంతులునాయుడు, మండల నాయకులు పి.రామమనోహర్‌రెడ్డి, బి.వీరరాఘవరెడ్డి, ఎంపీటీసీ గణేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు ఎ.ఆనందరెడ్డి, ఏఎస్‌పేట మహిళా కన్వీనర్ బి.పద్మజారెడ్డి, సంగం మండల కన్వీనర్ కె.రఘునాథరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఓబులరెడ్డి, ఎంపీపీ ధనలక్ష్మి, యువజన విభాగం నాయకులు కె.రవిరెడ్డి, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'పెంచలకోన' ఆదాయం రూ.11.68 లక్షలు

రాపూరు: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానానికి నూతన సంవత్సరం ఒక్కరోజు భక్తుల ద్వారా రూ.11,68,661లు రాబడి వచ్చినట్లు దేవస్థాన అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలనీలాలు టిక్కెట్లు ద్వారా రూ.18,880, శీఘ్ర దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.3,72,300, బ్రేక్ దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.77,400, టోల్‌గేట్ ద్వారా రూ.34, 500, ప్రసాదాలు విక్రయాల ద్వారా రూ.4,52,350, అన్నదానం పథకం ద్వారా రూ.1,69,849, కల్యాణం చదివింపుల ద్వారా రూ.9,074 రాబడి వచ్చినట్లు తెలిపారు.

ఆర్టీసీకి రూ.1.5లక్షల రాబడి

రాపూరు ఆర్టీసీ డిపోకు ఒక్కరోజు పెంచలకోనకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు ద్వారా లక్షా ఐదువేల రూపాయల రాబడి వచ్చినట్లు డిపో మేనేజర్ ఫయాజ్ అహ్మద్ తెలిపారు.

భారీగా పెరిగిన 'రంగడి' ఆదాయం



ఆదాయం లెక్కిస్తున్న దృశ్యం

నెల్లూరు(బృందావనం): రంగనాయకుల పేటలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీతల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానంలో ఈ ఏడాది ముక్కోటి ఆదాయం భారీగా పెరిగింది. ముక్కోటి, నూతన ఆంగ్ల సంవత్సర సందర్భంగా లక్షమందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుని కానుకల రూపంలో రూ.14,70,647 సమర్పించారు. వివరాలను దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి సుధాకర్‌రావు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు, భక్తులు, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం స్వామివారి హుండీల లెక్కింపు జరిగింది. పండగనాడు టిక్కెట్లు కలెక్షన్ ద్వారా రూ.10,36,132(గత ఏడాది రూ.7,10,500), తాత్కాలిక హుండీల ద్వారా రూ.4,34,515(గత ఏడాది రూ.2,67,161) ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.

క్వారీ వస్తే.. ఖాళీ చేయాల్సిందే

- ప్రజలు వ్యతిరేకిస్తున్నా వెనక్కి తగ్గని వైనం
- దొంతాలిలో 110 ఎకరాల కేటాయింపునకు చర్యలు
- పంచాయతీ తీర్మానం చేసేందుకు రూ.లక్షల్లో ఆఫర్
- బీడుగా మారనున్న 600 ఎకరాల సాగు భూములు
- గ్రామాన్నే తరలించాల్సి ఉంటుందంటున్న ప్రజలు

ప్రజలు వ్యతిరేకిస్తున్నా.. గ్రావెల్ క్వారీ ఏర్పాటు చేసేందుకు అధికారులు సై అంటున్నారు. నెల్లూరు రూరల్ మండలం దొంతాలి సమీపంలో 110 ఎకరాల్లో పనులకు ప్రయత్నాలు చేస్తున్నారు. 40 అడుగుల లోతుగా తవ్వకాలు చేపట్టాలని నిర్ణయించారు. దీంతో 10 వేల మంది కష్టాలు పడే అవకాశం ఉంది. 600 ఎకరాల మాగాణి భూములు బీడుగా మారే అవకాశం ఉంది. సుమారు 15 వేల పశువులకు, జీవాలకు మేత లభించదు.



దొంతాలి చెరువు



క్వారీ ఏర్పాటు చేయబోయే ప్రాంతం

నెల్లూరు(పొగతోట): నెల్లూరు రూరల్ మండలంలోని దొంతాలి గ్రామ సమీపంలో గ్రావెల్ క్వారీ ఏర్పాటు వల్ల దొంతాలి, సిద్ధవరప్పాడు, అమంచర్ల, మన్నవరపాడు తదితర గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడనున్నారు. క్వారీ ఏర్పాటుకు భారీ స్థాయిలో (కోటి రూపాయలు) ఆఫర్ పెట్టినట్లు సమాచారం. పంచాయతీ తీర్మానం చేసేందుకు దొంతాలి గ్రామంలో ఒక పెద్ద వ్యక్తికి రూ.15 లక్షలు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పంచాయతీ సభ్యులు తీర్మానం చేసేందుకు అంగీకరించలేదు. దీంతో ఏదో ఒక విధంగా క్వారీ ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. 110 ఎకరాల భూముల కేటాయింపునకు సర్వే చేయకుండా.. క్వారీ ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టడం గమనార్హం.

తప్పని ఇబ్బందులు..

దొంతాలి అటవీ ప్రాంతంలో 1,700 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్ భూములున్నాయి. ఈ భూముల్లో దొంతాలి, అమంచర్ల, సిద్ధవరప్పాడు, మన్నవరపాడు తదితర గ్రామాలకు చెందిన వేలాది పశువులు, జీవాలకు మేత లభిస్తుంది. దొంతాలి చెరువు కింద 600 ఎకరాల ఆయకట్టు ఉంది. వర్షాలు పడిన సమయంలో అడవిలోని చిన్న కాలువల ద్వారా నీరు దొంతాలి చెరువులోకి చేరుతుంది. చెరువులో నీరు ఉండటం వల్ల భూగర్భజలాలు అధికంగా ఉన్నాయి. ఈ రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లో 110 ఎకరాల్లో క్వారీ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. 40 అడుగుల లోతు వరకు తవ్వకాలు చేయనున్నారు. క్వారీకి అనుమతి ఇచ్చి తవ్వకాలు చేపడితే పై నుంచి వర్షాపు నీరు వచ్చి చెరువులో చేరదు. చెరువు ఎండిపోయి.. ఆయకట్టు బీడుగా మారుతుంది. పశువుల కాపరులు ఉపాధి కోల్పోయే అకాశం ఉంది. 40 అడుగుల లోతులో తవ్వకాలు చేపడితే భారీ స్థాయిలో గోతులు ఏర్పడి పశులు పడి మరణించే అవకాశం ఉంది.

ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదు..

నాలుగు నెలల కిందట పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సభ్యులు లేకుండా కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పి, తీర్మానం చేసి, రికార్డుల్లో నమోదు చేసినట్లు సమాచారం. తీర్మానం చేసే సమయంలో కార్యదర్శి, సభ్యులందరూ ఉండాలి. ఎవరూ లేని సమయంలో తీర్మానం చేసినట్లు రికార్డుల్లో నమోదు చేశారని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై దొంతాలి ప్రజలు కలెక్టర్ ఆర్.ముత్యాలరాజుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. క్వారీ ఏర్పాటు వల్ల రాబోవు తరాల ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున ఎట్టిపరిస్థితుల్లో ఒప్పుకునే ప్రసక్తే లేదని ప్రజలు చెబుతున్నారు. అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని దొంతాలి సర్పంచ్ భర్త వెంకయ్యనాయుడు, మాజీ సర్పంచ్ శంకరయ్య తెలిపారు. ప్రజలు వ్యతిరేకిస్తున్న క్వారీ ఏర్పాటు చేయదలిస్తే దొంతాలి గ్రామాన్ని మరోక ప్రాంతానికి తరలించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

బతుకుదెరువు కోల్పోతారు



క్వారీ ఏర్పాటు వల్ల పశువుల కాపరులు బతుకుదెరువు కోల్పోతారు. క్వారీ ఏర్పాటును నాలుగు గ్రామాల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. క్వారీ ఏర్పాటును ఎట్టి పరిస్థితిల్లో ఒప్పుకోం.

– టి.వెంకటరమణయ్య, దొంతాలి ఎంపీటీసీ

ఆయకట్టు బీడుగా మారుతుంది



దొంతాలి చెరువుకు పై నుంచి వర్షాపు నీరు వచ్చి చేరుతుంది. క్వారీ ఏర్పాటు వల్ల చెరువులోకి నీరు రాదు. దీంతో చెరువు ఎండిపోయి 600ఎకరాల ఆయకట్టు బీడుగా మారుతుంది.

– సీహెచ్ శంకరయ్య, మాజీ సర్పంచ్

గ్రామాన్ని తరలించండి



చెరువు పైన ఉన్న భూముల్లో క్వారీ ఏర్పాటు చేస్తే ప్రజలు పంటలు, పనులు లేక ఇబ్బందులు పడతారు. ఆర్థికంగా నలిగిపోతారు. ప్రజలు వ్యతిరేకిస్తున్న క్వారీ ఏర్పాటు చేయదలిస్తే గ్రామాన్ని మరోక ప్రాంతానికి తరలించాలి.

– ఎం.వెంకటేశ్వర్లు, వార్డు సభ్యుడు

టీడీపీ నేతకు బెయిల్

ఆత్మకూరు: విధుల్లో ఉన్న మెప్మా సీసీ భాస్కర్‌పై దాడికి పాల్పడిన టీడీపీ నేతకు బెయిల్ మంజూరైంది. వివరాల మేరకు.. ఇటీవల వివిధ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాల మంజూరు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మెప్మా సీసీ భాస్కర్ విధుల్లో ఉన్నారు. ఆయనపై స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ భర్త డక్కా మల్లికార్జున తమ వర్గానికి చెందిన వారికి సబ్సిడీ రుణాల మంజూరులో సీసీ పట్టించుకోవడం లేదంటూ దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సీసీ ఇచ్చిన ఫిర్యాదుతో ఆత్మకూరు పోలీసులు అతనిని అరెస్ట్ చేశారు. పలువురు టీడీపీ నేతల జోక్యంతో స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపిన విషయం తెలిసిందే. ఈ విషయాలన్ని పత్రికల ద్వారా వెల్లడి కావడంతో జిల్లా పోలీస్ బాస్ ఆత్మకూరు పోలీస్ సిబ్బందిపై ఫైర్ అయ్యారు. విధులు నిర్వహిస్తున్న అధికారిపై దాడికి పాల్పడిన వారికి స్టేష న్ బెయిల్ ఎలా ఇస్తారంటూ మండిపడ్డారు. మరుసటి రోజే మల్లికార్జునను అదుపులోకి తీసుకుని జై లుకు తరలించారు. ఈ నేపథ్యంలో ఎట్టకేలకు మంగళవారం బెయిల్ మంజూరు కావడంతో ఆ యన విడుదలయ్యారు. అయితే ఆనం వర్గంగా కొనసాగుతున్న కౌన్సిలర్ భర్త కేసు విషయమై తొలి రోజు హడావుడి చేసిన ఆ వర్గీయులు అనంతరం ఆయనను పట్టించుకోలేదు. ఈ క్రమంలో నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జి కన్నబాబు జోక్యం చేసుకుని బెయిల్ రావడంలో కృషి చేశారని, దీంతో మంజూరైందని టీడీపీ వర్గాలు పేర్కొన్నాయి.

పోలీసుల అదుపులో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి?

నెల్లూరు(పొగతోట): ఎన్‌పీసీకి సంబంధించి డీఎస్ఓ కార్యాలయంలో పని చేస్తున్న కార్తీక్ అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి విచారణ చేస్తున్నట్లు తెలిసింది. చౌక దుకాణాల ద్వారా రేషన్‌కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్నారు. పంపిణీ విషయంలో ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయి అవకతవకలకు పాల్పడినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బొల్లినేని మెడ్‌స్కిల్స్‌లో ఉచిత శిక్షణ

నెల్లూరు(బారకాసు): బొల్లినేని మెడ్‌స్కిల్స్ సెంటర్‌లో పలు కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని ఆ సెంటర్ హెడ్ సీహెచ్ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొల్లినేని హాస్పిటల్‌కు చెందిన బొల్లినేని మెడ్ స్కిల్స్ సెంటర్ రెండో వార్షికోత్సవ సందర్భంగా తమ సెంటర్, ఏపీ ఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 848 మందికి పలు కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశం కల్పించామన్నారు. ప్రస్తుతం ద్వితీయ నర్సింగ్, పారామెడికల్ కోర్సులో స్టైఫండ్‌తో చదివిస్తున్నామని తెలిపారు. అలాగే 10వ తరగతి పూర్తి చేసిన వారికి రెండు కోర్సులు, ఇంటర్ మీడియట్ పూర్తిచేసిన వారికి 16 కోర్సులు, డిగ్రీ పూర్తి అయిన వారికి 5 కోర్సుల్లో నైపుణ్యంతో కూడిన శిక్షణ కల్పిస్తున్నామన్నారు. అన్ని వర్గాల వారికి మూడు నెలల ఆయుర్వేద, యోగా కోర్సుల్లో ఉచిత శిక్షణ, వసతి, భోజనం కల్పించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు మూడు నెలల జీడీఏ మెడికల్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, డిగ్రీ చదివిన వారికి 4నెలల మెడికల్ కోడింగ్, బిల్లింగ్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు నిర్ణీత రుసుముతో బీఎస్సీ నర్సింగ్, ఎంఎల్‌టీ, బీపీటీలలో కూడా శిక్షణ ఇస్తున్నామన్నారు. అభ్యర్థులు ఈ నెల 5వ తేదీ లోపు నగరంలోని బొల్లినేని హాస్పిటల్‌లో ఉన్న బొల్లినేని మెడ్‌స్కిల్స్ సెంటర్‌లో జెరాక్స్ సర్టిఫికేట్స్‌తో హాజరు కావాలన్నారు. వివరాలకు 7337362529, 9492009083 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

నేడు ఫ్లెమింగో ఫెస్టివల్ ర్యాలీ : జేసీ



సమావేశం మాట్లాడుతున్న ఇంతియాజ్

నెల్లూరు(పొగతోట): ఫ్లెమింగో ఫెస్టివల్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బుధవారం స్థానిక వీఆర్సీ సెంటర్ నుంచి గాంధీబొమ్మ వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు జేసీ ఎ.ఇంతియాజ్ పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేసీ మాట్లాడారు. ఈ నెల 7, 8, 9 తేదీల్లో సూళ్లూరుపేట ప్రధాన వేదికగా పక్షుల పండగ నిర్వహిం చనున్నామన్నారు. ఈ పండగకు సినీతార హన్సిక, టీవీ తారలు హాజరవుతారన్నారు. సంగీత దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో గానకచేరి ఉంటుందన్నారు. రాష్ట్ర మంత్రులు భూమా అఖిలప్రియ, శిద్దా రాఘవరావు, పి.నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

సినిమా థియేటర్ల ప్రతినిధులతో సమావేశం

పక్షుల పండగకు సంబంధించి జేసీ ఎ. ఇంతియాజ్ కలెక్టరేట్‌లో షాపింగ్‌మాల్స్, సినిమా థియేటర్లు, బంగారు ఆభరణాల షాపుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. పక్షుల పండగకు సంబంధించి ప్రజలకు అవగాహన కలిగేలా ప్రచారం నిర్వహించాలన్నారు.

6 నుంచి ఫెస్టివల్ క్రీడలు

సూళ్లూరుపేట: కలెక్టర్ ఆర్.ముత్యాలరాజు ఆధ్వర్యంలో సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌లో భాగంగా ఈ నెల 6 నుంచి 9వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి పీవీ రమణయ్య తెలిపారు. క్రీడాకారులు ఈనెల 5వ తేదీ లోపు ఎంట్రీలను పంపాల్సి ఉంటుందని తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కే లీలకుమార్ వద్ద ఎంట్రీలు నమోదు చేసుకోవాలని కోరారు.

సమాజంలో యువతదే కీలక పాత్ర

■ 5న యువజన సదస్సును జయప్రదం చేయాలి
■ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): సమాజంలో యువత పాత్ర కీలకమైందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక బీవీ నగర్ ప్రాంతంలోని సిద్ధార్థస్కూల్ ఆవరణలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పి.రూప్‌కుమార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ యువకులు మంచి ఆలోచనలతో ముందుకు సాగితే సమాజం కూడా బాగుంటుందన్నారు. ఈ నెల 5వ తేదీన నగరంలోని టౌన్‌హాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ నెలలో వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనకు వస్తుండటంతో యువత ఎక్కువగా పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. 5వ తేదీ నెల్లూరులో జరిగే యువజన సదస్సు రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండే విధంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాక, ప్రైవేటు సంస్థలు అవకాశాలు ఇవ్వకపోతే యువత ఎక్కడికి పోవాలని ప్రశ్నించారు. ఈ విషయాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు పి.రూప్‌కుమార్ మాట్లాడుతూ నెల్లూరులో వైఎస్సార్ సీపీ తరపున ఎటువంటి కార్యక్రమం జరిగినా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పెద్దన్నపాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ నెల 5న జరిగే కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు వస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలనికోరారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి, తాటి వెంకటేశ్వర్లు, ఎం.సురేష్‌రెడ్డి, బెజవాడ మేఘనాథ్‌సింగ్, బొబ్బల శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

నా క్లయింట్ శ్రీ పోలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి నివాసము చిలికామ్, దక్షిణ గోవా, గోవా రాష్ట్రం వారి సూచనమేరకు తెలియజేయడం ఏమనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పాలన విభాగము విశాఖపట్నం వారు, బ్యాంకునకు రావలసిన రుణం రాబట్టుకొను నిమిత్తము శ్రీమతి వి.శాంతి ప్రభ గారికి చెందిన ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని తే 27-12-2017దిన 'E' వేలము నిర్వహించగా సదరు వేలము నా క్లయింటు రూ. 67,43,000/-లకు అధిక పాటదారుగా నిర్ధారించబడి సదరు మొత్తములోనికి 25% అనగా రూ. 17,15,300/-లు సదరు బ్యాంకు వారికి జమ చేయడం జరిగినది. మిగిలిన మొత్తము రూ. 50,27,700/-లు తే 11-1-2018ది లోపల చెల్లించి సదరు ఆస్తి విక్రయమును ఖరారు చేసుకొనవలసివున్నది. కావున ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైనా ఎలాంటి అభ్యంతరములు హక్కులు, వివాదములు ఉన్న యెడల ఈ పత్రికా ప్రకటన తేది నుండి 7 రోజులలో తెలుపుకొనవలసింది.

షెడ్యూలు

నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగర్, లక్ష్మీనగర్ ఎక్స్‌టెన్షన్ సర్వే నెం. 862, వార్డు నెం. 27/1, ప్లాటు నెం.2, డోరు నెం. 993 సమీపమున యమ్.సి.రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ 30 అంకణముల 55 చ॥అ॥లు లేక 246.11 చ॥గ॥లు ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: రాధాకృష్ణ మూర్తికి చెందిన ఈ ప్లాటులోని మిగతా స్థలము, దక్షిణము: ప్లాటు నెం 3 మరియు 4, పడమర: ప్లాటు నెం.1, ఉత్తరం: 33 లే అవుట్ రోడ్డు.

కాకుటూరు రమేష్‌రెడ్డి, B.Com., B.L.,
రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు. సెల్: 9440277437

నేటి నుంచి పది విద్యార్థులకు 'సంకల్పం'

■ వచ్చే నెల 23 వరకు ప్రత్యేక కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ శామ్యూల్

నెల్లూరు (టౌన్): పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు ఈ నెల 3 నుంచి వచ్చేనెల 23వ తేదీ వరకు సంకల్పం పేరుతో 35 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఈఓ కె.శామ్యూల్ తెలిపారు. స్థానిక సుబేదార్‌పేటలోని సెయింట్‌జాన్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు మార్చి 15 నుంచి ప్రారంభం కానున్నట్లు చెప్పారు. పరీక్షలకు 72 రోజుల పాటు సమయం ఉందన్నారు. జిల్లాలో 328 ప్రభుత్వ హైస్కూల్స్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సంకల్పం కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మైక్రో షెడ్యూల్ పూర్తయిందన్నారు. వారానికి ఒకసారి వీక్లీ టెస్ట్ నిర్వహించామన్నారు. సిలబస్‌ను పూర్తి చేయడమే గాకుండా రివిజన్ చేయడం ప్రధాన ఉద్దేశమన్నారు. ఒక్కో సబ్జెక్టును ఐదు భాగాలుగా విభజించి, అంటే మొత్తం ఏడు సబ్జెక్టులకు సంబంధించి 35 భాగాలుగా చేసి ఒక్కోరోజు ఒక్కో భాగాన్ని పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు డీఈఓ, డీవీఈఓ ఆధ్వర్యంలో మూడు డివిజన్లకు నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు తెలిపారు. ఏ రోజు సబ్జెక్టు మీద ఆరోజు సాయంత్రం 4.30 గంటలకు వాట్సాప్‌లో పరీక్షను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా పదో తరగతి విద్యార్థులకు సంబంధించి 10 పాయింట్లపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. నెల్లూరు డివిజన్‌కు నరసాపురం హైస్కూల్ హెడ్‌మాస్టర్ జి.శ్రీనివాసరావు, గూడూరు డివిజన్‌కు గిద్దలూరు హైస్కూల్ హెడ్‌మాస్టర్ శోభనాద్రి, కావలి డివిజన్‌కు సర్వాయిపాలెం హైస్కూల్ హెడ్‌మాస్టర్ సత్యనారాయణను నోడల్ ఆఫీసర్లుగా నియమించినట్లు వెల్లడించారు. పది పరీక్షల్లో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా, మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ డీఈఓ షాఅహ్మద్, జిల్లా సైన్స్ అధికారి రాధారాణి పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

నా క్లయింట్ శ్రీ పోలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి నివాసము చిలికామ్, దక్షిణ గోవా, గోవా రాష్ట్రం వారి సూచనమేరకు తెలియజేయడం ఏమనగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి పాలన విభాగము విశాఖపట్నం వారు, బ్యాంకునకు రావలసిన రుణం రాబట్టుకొను నిమిత్తము బొందిలి బాలాజీసింగ్ గారికి చెందిన ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని తే 27-12-2017దిన 'E' వేలము నిర్వహించగా సదరు వేలము నా క్లయింటు రూ. 55,20,100/-లకు అధిక పాటదారుగా నిర్ధారించబడి సదరు మొత్తములోనికి 25% అనగా రూ. 13,98,100/-లు సదరు బ్యాంకు వారికి జమ చేయడం జరిగినది. మిగిలిన మొత్తము రూ. 41,22,000/-లు తే 11-1-2018ది లోపల చెల్లించి సదరు ఆస్తి విక్రయమును ఖరారు చేసుకొనవలసివున్నది. కావున ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి ఎవ్వరికైనా ఎలాంటి అభ్యంతరములు హక్కులు, వివాదములు ఉన్న యెడల ఈ పత్రికా ప్రకటన తేది నుండి 7 రోజులలో తెలుపుకొనవలసింది.

షెడ్యూలు

నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్, నెల్లూరు టౌన్, లెక్చరర్స్ కాలనీ, మాగుంట లే అవుట్ సర్వే నెం. 610/1, వార్డు నెం. 23, ప్లాటు నెం. 364/ఎ, డోరు నెం. 1490 సమీపము 26.54 అంకణములు లేక 212.32 చ॥గ॥లు ఖాళీ స్థలమునకు హద్దులు: తూర్పు: రోడ్డు, దక్షిణము: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాటు నెం.364/బి, వై.మల్లికార్జునరెడ్డి తదితరులు.

కాకుటూరు రమేష్‌రెడ్డి, B.Com., B.L.,
రమేష్‌రెడ్డినగర్, నెల్లూరు. సెల్: 9440277437

ఆలస్యంగా నడిచిన రైళ్లు

నెల్లూరు(సెంట్రల్): పొగమంచు కారణంగా ఢిల్లీవైపు నుంచి వచ్చే రెండు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం తెలిపారు. జీటీ ఎక్స్‌ప్రెస్ మంగళవారం 13 గంటలు, కేరళ ఎక్స్‌ప్రెస్ 6 గంటల ఆలస్యంగా నడిచాయని పేర్కొన్నారు. బుధవారం కూడా జీటీ ఎక్స్‌ప్రెస్ సుమారు 10 గంటలు, కేరళ ఎక్స్‌ప్రెస్ రెండు గంటలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని రైల్వే అధికారులు తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ముత్తుకూరు శాఖ,
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

"సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002" లోని సెక్షన్ 13(2) క్రింది జారీ అయిన ప్రకటన

దిగువ కాలమ్ నెం.1లో పేర్కొన్న వ్యక్తి రుణగ్రహీత అయివున్నారు. తనఖా పెట్టిన ఆస్తి వివరాలు కాలమ్ నెం.2లో ఇవ్వబడినవి. కాలమ్ నెం. 3 లోని వారు హామీదారులు. అనేకసార్లు రిమైండర్లు పంపినప్పటికీ తెలిపిన విధంగా బకాయి వున్న మొత్తాలు తిరిగి చెల్లించడంలో విఫలమైన రుణగ్రహీతల వివరాలు కాలమ్ నెం.4 నందు ఇవ్వబడినది. తత్ఫలితంగా RBI మార్గదర్శక సూత్రాల ప్రకారం బకాయిలు NPA గా వర్గీకరించబడినవి. దిగువ వివరించిన రుణఖాతాలో SARFAESI చట్టంలోని సెక్షన్13(2) క్రింద 22.12.2017న రుణగ్రహీత/ గ్యారంటార్‌కు పంపిన నోటీసు బట్వాడా కాకుండా తిరిగి వచ్చినది. అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేది నుంచి 60 రోజులలోగా కాలమ్ నెం.3లో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా సంబంధిత రుణగ్రహీతను కోరడమైనది. లేనట్లయితే తమకు గల బకాయి మొత్తాన్ని వసూలు చేయుటకు సంబంధిత రుణ ఖాతాలో దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తిపై SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద చర్యలు చేపట్టుటకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తుకూరు శాఖ వారికి తప్పనిసరి అవుతుంది.

రుణగ్రహీతల పేర్లు & చిరునామాలు(01)	తనఖాలో వున్న ఆస్తి(02)	హామీదారుని పేర్లు & చిరునామాలు(03)	బకాయి మొత్తం (04)
మెస్సర్స్ కె.కె.మొబైల్స్, ప్రొప్రయిటర్: కె.వి.హరీష్ కుమార్, నివాసం: బ్యాంకు వీధి, మెయిన్‌రోడ్డు, ముత్తుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, ముత్తుకూరు గ్రామం మరియు మండలం, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గర, వార్డునెం.05, డి.నెం.210 గల ఖాళీ స్థలం యొక్క విస్తీర్ణం 10 అంకణములు లేదా 80 చ.గ. . అవిభాజ్య వాటా గల స్థలం యొక్క హద్దులు: తూర్పు: వి.రాఘవయ్య ఇల్లు, దక్షిణం: ఎస్.కె.ఖయ్యూమ్ సాహెబ్ స్థలం, పడమర: ఎస్.కె.బషీర్ అహ్మద్ స్థలం, ఉత్తరం: నెల్లూరు నుండి క్రిష్ణపట్నం పోర్టు రోడ్డు.	కువ్వం వెంకట వాసవి భర్త కె.నరసింహారావు బ్యాంకు వీధి, మెయిన్ రోడ్డు, ముత్తుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా	22.12.2017 నాటికి రూ.5,50,273/- + తేది: 23.12.2017 నుండి భవిష్యత్ వడ్డీ

ప్రదేశం : ముత్తుకూరు
తేది : 22.12.2017

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తుకూరు శాఖ

Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..



ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం



బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం



వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత



జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు



వెల్లివిరిసిన ఆనందం..






అవ్వకు ఓదార్పు..



భరోసానిస్తూ..



బ

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెరు అడుగ






పూలవాండ్లపల్లె శివారులో
వినతులు అందుకుంటూ..

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పడమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.



అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ



సమస్య

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్ మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య

“నేను పుట్టు గుడ్డివాడిని. జ
కునేందుకు ఎక్కడి నుంచో జగనన్న
తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూ
సామి గొంతు వింటే సాలనుకున్నా
నాడు. నాతో మాట్లాడినాడు. నా బ
ఇంతకన్నా ఏం కావాలి సామీ..” అ
చెందిన దేశయ్య తన సంతోషాన్ని
తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్
నేత కోసం ఎదురు చూస్తున్నాడు..
హన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తు
ఆనందానికి లోనయ్యారు.


...దంపప్పను స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

...గని ...లు


అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న


...లు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం


జగనన్నను కలిసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం


అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశీరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

...సంతోషం!

...నాల బాధల్ని తెలుసు ... వస్తా ఉండాడని ...డలేను. కనీసం ఆ ... కానీ అన్న నన్ను తాకి ...గోగులు అడిగినాడు. ...అంటూ వాల్మీకిపురానికి ...వ్యక్తంచేశారు. ఆయన ... పక్కన నిలబడి జన ... ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మో...కుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని



పరిహారం ఇవ్వలేదన్నా

‘‘అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..’’ అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారి పల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

‘సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు’ అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలిసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.





క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్

కార్మిక శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు(సెంట్రల్): నెల్లూరులోని గాంధీబొమ్మ వద్ద ఉన్న కార్మిక శాఖ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆవిర్భవించిన సందర్భంగా అసోసియేషన్ క్యాలెండర్‌ను కార్మిక శాఖ ఉప కమిషనర్ ఎస్వై శ్రీనివాస్ మంగళవారం అవిష్కరించారు. కార్యక్రమంలో ఎన్‌జీఓ సభ్యులు పాల్గొన్నారు.

5న చార్లీ-436 నౌక ప్రారంభం

ముత్తుకూరు: కృష్ణపట్నం ఇండియన్ కోస్టుగార్డు పరిధిలోకి మరో నౌక ప్రవేశించనుంది. 'చార్లీ-436' అనే ఈ నౌకను ఈ నెల 5వ తేదీన ప్రారంభిస్తామని కోస్టుగార్డు కమాండింగ్ ఆఫీసర్ అమిత్ ఉనియాల్ తెలిపారు.

12 మంది గార్డులతో ఈ నౌక తీరంలో గస్తీ నిర్వహించనుందని పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ ముఖ్య అతిథిగా ఈ వేడుకలో పాల్గొని, నౌకను ప్రారంభిస్తారని తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్



■విశ్వశాంతి NOS కాలేజ్: ఒకే సం॥లో Inter, 10th, Degree, P.G. B.Ed, T.T.C. అడ్మిషన్లుకు B.బుజ్జిబాబు M.Sc, B.Ed. Cell: 81216 06889, 94915 37945. [NA-8465]

DIRECT FINAL YEAR

■ BA, B.Com, B.Sc, BLIS, BBA, MA, M.Com, MBA, MCA, MLIS, DIP, B.Tech, M.Tech, Ph.D, Yearwise & ఒకేసం.లో కూడా పూర్తి చేసుకొనే అవకాశం. 9030030125, 126. [T-2601]



PLOT FOR SALE

■నెల్లూరు సిటి పరిధిలో NH-5 దగ్గర పద్మావతి గ్రీన్ సిటి వెనుక భాగములో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అనువైన ప్లా 18 అం॥ 5,49,000లకే ప్లాట్లు కలవు. సెల్: 95734 75039. [N-0900672]

■నెల్లూరు రైల్వేస్టేషన్ నుండి 6 కి.మీ దూరంలో మైపాడు బీచ్‌రోడ్డుకు కేవలం 11 మరియు 16 లక్షలకు ఇల్లు నిర్మింస్తున్న మా లే అవుట్‌లో ఓపెన్ ప్లాట్లు మాత్రమే కలవు. 8500303535 [N-0900664]

■ఇందుకూరుపేట మెయిన్‌రోడ్డులోని విజయలక్ష్మి సినిమాహాలు ప్రక్కన 40 అంకణముల పడమర ఫేస్ స్థలం అమ్మబడును. ఫోన్: 96422 86826, 70958 44348. [NA-1322]

LAND FOR SALE

■నెల్లూరు – రాపూరు మెయిన్ రోడ్‌లో ఏపినాపి గ్రామంవద్ద 10 ఎకరముల పొలం అమ్మకం. నేషనల్ హైవే కోట చీలురోడ్‌లో సాయి హైవే సిటీలో 5 ప్లాట్లు (నెం. 388 – 392) 125 అం॥ స్థలం అమ్మకం. వివరాలకు సంప్రదించండి: 89194 94802, 91779 23489. [NA-607]

HOUSE FOR SALE

■రెండు (అంతస్తుల) డబుల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ కల ఇల్లు (New) అమ్మబడును. సంప్ర: 98499 99280, 97009 21539. [NA-8543]

■నెల్లూరు జిల్లా, పొదలకూరు సబ్ రిజిస్ట్రార్ వీధి నందు గల 351/2 అం॥ స్థలము అందులో గల ఇల్లు 91/2 అం॥ గ్రౌండ్ ఫ్లోర్, 101/2 అం॥ 1వ ఫ్లోర్ అమ్మబడును. ఇల్లు ఈస్ట్ ఫేసింగ్, రోడ్డు సౌత్ ఫేసింగ్. సంప్ర: 9440569852, 93980 45320 (నో బ్రోకర్స్). [NA-8541]

FLAT FOR SALE

■MSC Buildersవారిసిరిగార్డెన్స్ పెద్దచెరుకూరు నందు, మినీఅపార్ట్‌మెంటు, G+2 నందు 6 Flats అమ్మకమునకు,కారుపార్కింగ్,లిఫ్ట్‌అన్నిసౌకర్యాలతో కలవు. మర్రిశీనయ్య, సెల్: 97019 04999. [NA-8542]



AYURVEDA

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

ASTROLOGY

■జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర. రాజు కోయదొర, సిరిమల్టీప్లెక్స్ ప్రక్కన, నెల్లూరు. ✆ 99599 23006. [B-0201]

■ కేరళ మహిశాశురవర్ధిని క్షుద్ర మాంత్రిక జ్యోతిష్యం. ఉచిత భవిష్యం, ఖచ్చిత పరిష్కారం, స్త్రీ/పు ఏ రకమైన కఠిన సమస్యయైనా 2 గంటల్లో పరిష్కారం చూపబడును. పండిత్ వామన్‌భట్ సంప్ర ॥ 72888 01008. [V-688769]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8–10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]

HOME NEEDS

■D.J. ఎలక్ట్రానిక్స్. EMI లేదా క్రెడిట్‌కార్డ్ వారికి శుభవార్త! 0 డౌన్ పేమెంట్‌తో LED TV /మొబైల్ /ఫ్రిడ్జ్/ల్యాప్‌టాప్, AC,కంప్యూటర్స్,వాషింగ్ మెషిన్స్ ఇవ్వబడును.కండీషన్స్‌అప్లై. 7675925679. [H-695922]

BUSINESS OFFER

■Serious Business Opportunity in the nutritional food & personal care industry, great possibility. For more information : 86868 60772. [N-608227]

■Wonderful Earning Opportunity to housewives, Colleg Students, Employ ees, with 1000/-rs Investment. Monthly earnings 10000/- Whatsapp Me.9640542019 [NA-8576]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజూ అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీమాధా కాండిల్స్. ఫోన్: 75501 73997 / 75501 73998. [V-688774]

■శశిశ్రీ క్యాండిల్స్&అగరబత్తులు,కప్పుసాంబ్రాన్ని తయారి నేర్పించబడును. అచ్చులు, ముడిసరుకులు హోల్‌సేల్ ధరకు అమ్మబడును. తయారు చేసిన వాటిని కొనబడును.9542424959, 7097835856. [T-0890834]

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■25 సం॥లు సేవ అనుభవంగల సంస్థ నందు ఫ్రాంచేజీలను ఆహ్వానించడమైనది. మార్కెటింగ్ లీడర్స్, MLM, మెడికల్ రిప్రజెంటివ్స్ అందరూ అర్హులే. ఫోన్: 90595 70248, 70138 06451 [V-740]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

FOR SALE

■ఏరేటర్స్ అమ్మబడును. Futi Aerators మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న 50 ఏరేటర్స్ అమ్మబడును. సంప్ర: 90329 01744, 79819 34447. [N-861193]

HEALTH CARE

■తీవ్రమానసిక,శారీరక సమస్యల నివారణ కోసం రిలాక్సేషన్ థెరపి ఉచితంగా పొందండి. ఆసుపత్రిలోని మీ ఆప్తులకు సహాయం కోసం Team Humanityసహకారంఉచితంగాపొందండి.7075920579 [N-861290]

TOURS & TRAVELS

■7-2-2018 కాశీయాత్ర, 6-4-2018 ఉజ్జేయనియాత్ర, 10-5-2018 చర్‌దామ్ యాత్ర, 28-6-2018 అమర్‌నాథ్ యాత్ర. దివ్యసాయి యాత్ర స్పెషల్. 9849871999 [NA-8488]



■Wanted PRO's (2 Nos) (Male) Front Office Executive (Female) (1,No) Pharmacist (Male) (1, No) Contact: Cell: 93462 39239 [N-0900671]

■ Part/Full time online computer Jobs. Just Typing words. Earn 6000/- to 15500/- P.M. Daily Payments. Cell: 9100358988, Nellore [NA-8574]

■Wanted Exp-Faculties to teach M.S.Office & Computer Hardware. Preference for MCA & MBA Faculties. Contact: Cell: 98661 11223 [N-0900668]

■Wanted Qualified Teachers to Teach VI - X th Classes Sub: Telugu, Hindi Salary : Rs.10,000 - 12,000/- to Teach I - V th Classes. Sub: Telugu, Hindi, Salary: Rs.6000 - 8000 /- Free Accoumidation & Food. Contact: 94401 00729, 94419 38149. [NA-610]

■An I.S.O Certified Company Requires Project Managers, Zonal Co-Ordinators, Dist Co-Ordinators & Service Engineers. Q: B.Tech / Any Degree. With Minimum Exp: 2,3Yrs in Any Project ✆ 91000 31033. corporate@cal-on.com [O-617570]

■Wanted Young Enthusiastic Computer Professianals with MCA/B.Tech.M.Sc (co mp) with good technical skills for crea tive work on Youtube etc., Nature of work will be Multitasking of works realated to Com puters & Opportunity to learn rare skills needed for our Hospital. Part time/Full time/ Housewives (Work from Home) can also contact. Only Passionate willing to learn with right attitude & advan cing their career along with earning are preferred. Cont: Dr. Andal Lakshmi Ferti lity clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914 [NA-614]

■Wanted Lady Accountant with Right Attitude with Knowledge of Accounts & Experience. Qualification: B.Com/Any Degree with Knowledge of Computers and Tally Necessary. Salary According to skills & experience. Cont: Dr. Andal Lakshmi Fertility Clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914 [NA-614]

■మొబైల్ షాపులో జాబ్ చేయుటకు లేడి & మా॥ ఎగి॥ Male కావలెను. Qlf: డిగ్రీ, 10th, Inter Certificates Must. జీతం:10,000. Opp. టౌన్ హాలు, దండువారి వీధి, నెల్లూరు. 9030709055 [NA-8265]

■ఫెయిత్ డా॥ రమణి B.P.T, MIAP 10th వరకు చదివినఅమ్మాయిలు,అబ్బాయిలు,ఆయ ఫిజియో అసిస్టెంట్స్‌గాకావలెను.మధురస్వీట్స్‌ఎదురువీధి, బృందావనం, నెల్లూరు-1, సెల్: 92464 65433. [N-608221]

■మా షాపు నందు పనిచేయుటకు జెరాక్ మెషిన్, లేడి ఆపరేటర్ కావలెను. సంప్రదించండి: శ్రీ కృష్ణ జెరాక్స్, విజయమహల్ గేట్, నెల్లూరు. సెల్: 8897808747. [N-0900660]

■ఫెయిత్ డా॥ రమణి 10th క్లాస్ చదివిన అమ్మాయిలు ఫిజియో అసిస్టెంట్స్‌గా ఆయా కావలెను. మధుర స్వీట్స్ ఎదురువీధి, బృందావనం నెల్లూరు-1. సెల్: 92464 65433 [N-0000]

■నెల్లూరులోని ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు కలవు. 7th to PG Pass / Fail, ITI, Hotel Management etc., Driving Licence ఉండాలి. ఫోన్: 9160949059. [N-608228]

■సాయికీర్తన ఎంటర్‌ప్రైజెస్, టెక్కేమిట్ట. వాటర్ ఫిల్టర్స్ (మినరల్‌వాటర్ మిషన్స్) రిపైర్ చేయుటకు బాయ్స్ (టెక్నీషియన్స్) & ఆఫీస్ నందు పనిచేయుటకు ఒక లేడి కావలెను. 944027 9929 [N-0900968]

■నెల్లూరు నందు పనిచేయుటకు చదువు కున్న సెక్యూరిటి గార్డ్స్ కావలెను. వయస్సు 45 సం॥లోపు, జీతం:6000/- నుంచి 8000/- రూం, భోజనం ఫ్రీ, 8125924098, 7098479101 [N-0900669]

■ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ టెలీకాలర్స్, అకౌంటెంట్, C.R.O, P.R.O సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ డిగ్రీ, జీతం: 6వేలు- 15వేలు. ఫోన్:9492357386 [NA-8573]

■ పవర్‌ప్లాంట్ నందు పర్మినెంట్‌గా చేయుటకు ITI, డిప్లమా, B.Tech (ALL) Any డిగ్రీ. స్త్రీ/పు. కావలెను. ఫ్రీరూమ్, ఫ్రీ భోజనం. జీతం: 20వేలు. 9502506096. [M-598525]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286312, 7097286317. [H-695926]

■పా/పు జాబ్స్: 9 AM to 2 PM, 3 to 9 PM, 6 to 10 PM, మేనేజర్స్, PRO's, రికవరి, టెలీకాలర్స్, కం॥ ఆపరేటర్స్, సూ॥వైజర్స్. జీ:10000+అకామిడేషన్. 8106755096. [NA-8553]

■జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టిందీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■కొత్తగాప్రారంభించిన మా 2వ బ్రాంచిలో జాబ్ చేయుటకు 28 మంది స్త్రీ/ పులు కావలెను. జీతం: 9600+DA4200+ ఫ్రీ రూం, అ:7th to డిగ్రీ. సింధూప్రమోషన్స్,నవాబుపేట,పత్తివారి స్కూల్ ప్రక్కన, నెల్లూరు, ✆ 9989349750. [T-0890832]

■ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ప్రొడక్షన్ / ఇంజినీరింగ్/ ఫైనాన్స్ & అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ లలో పనిచేయుటకు డిప్లామా(మెకానికల్)/ B.Tech(మెకానికల్)/B.Sc/B.Com). Any Degree విద్యార్హత ఉన్న వ్యక్తులు కావలెను. 91-861 3307013, +91-8613307015, 9100113331. [N-0900570]

■Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్ (34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]

■గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం, రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్-52, ట్రాలి సూ॥వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■వెంటనే కావలెను. మీ జిల్లాలో గల HPL కంపెనీ నందు పనిచేయుటకు సూ॥వై, జూ॥అకౌంట్స్, టీం ఇన్‌చార్జ్, టీం లీడర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హెల్పర్స్ కావలెను. 10,000/-వేలు ఆపైన రూం+మీల్స్ ఫ్రీ Q: 5th to Any డిగ్రీ.సంప్రః 99488 50862, 99488 50896 [G-628]

■Nelloreలో Master Minds విద్యాసంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June 2018. Qualification: Inter/ Degree. Two Wheelar Must. Salary: 10000/- to 12000/-+ Petrol Allowance ఇవ్వబడును. Cell: 94931 50937 [G-1014]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.

ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

అమ్మా.. అమ్మోరు తల్లో

- అల్లూరులో గ్రామదేవతల తిరునాళ్ల
- సంప్రదాయ పద్ధతిలో ఉత్సవం

అల్లూరు: ఎంతో ప్రఖ్యాతి పొందిన అల్లూరు గంగమ్మ, కలుగోళమ్మ, పోలేరమ్మల తిరునాళ్ల మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. కావలి మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆచారం ప్రకారం కుమ్మరి వీధి నుంచి మూడు చద్దికుండలను మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి నందిబొమ్మ వద్ద, మహాలక్ష్మమ్మ గుడి వద్ద, పోలేరమ్మ ఆలయం వద్ద ఉంచారు. అనంతరం భక్తులు కుండల్లో ఇళ్ల నుంచి చదిని తీసుకొచ్చి మూడు చోట్లా నైవేద్యం పెట్టారు. ఈక్రమంలో కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, శివప్రియ దంపతులు తమ ఇంటి నుంచి దాదాపు 50 మంది మహిళలతో కలసి చద్దికుండలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి నైవేద్యం సమర్పించారు. అనంతరం సేకరించిన చద్దిని ప్రజలందరికీ పంపిణీ చేశారు. ఈ ప్రసాదాన్ని స్వీకరించేందుకు భక్తులు ఆసక్తి చూపారు. కాగా ఉదయం పోలేరమ్మకు బంగారు చీర, బంగారు కిరీటం ఏర్పాటు చేశారు. వీటిని ధరించిన అమ్మవారు సాయంత్రం భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే ఉదయం నుంచి పొంగించిన పొంగళ్లను పెద్ద కాపు, పెద్దమాదిగ, పెద్దగొల్ల, చాకలి, మంగలికి సంప్రదాయబద్ధంగా అందించి, అనంతరం భక్తులకు పంచిపెట్టారు. సాయంత్రం నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు విశేషంగా తరలివచ్చారు.


ప్రత్యేక అలంకారంలో అమ్మవారి ఆలయం


ఆకట్టుకున్న అమ్మవార్ల వేషధారణలు

అలరించిన కార్యక్రమాలు

తిరునాళ్ల సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కోలాటాలు, వేటపాలెం తప్పెట్లు, డీజే సౌండ్స్, తీన్‌మార్, కీలుగుర్రాలు, చెక్క బొమ్మలు, కేరళ డ్రమ్స్, తంజావూరు డ్యాన్స్ సందర్శకులను అలరించాయి. కాగా ఏటా ఒక ప్రముఖుడికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనంతో పాటు సన్మానం చేసే ఆనవాయితీలో భాగంగా ఈ ప్రముఖ సినీ సంగీత దర్శకుడు కోటికి సన్మానం చేశారు. ఈ క్రమంలో ముందుగా అమ్మవారిని దర్శించుకున్న ఆయన అనంతరం మ్యూజికల్ నైట్‌లో పాల్గొన్నారు. ప్రముఖ గాయకులు హేమచందర్, శ్రావణభార్గవి, పాడుతాతీయగా విన్నర్ నాదప్రియల గానాలు, జబర్దస్త్ ఫేమ్ శాంతికుమార్ ప్రదర్శన, హైదరాబాద్ బృందం నృత్య ప్రదర్శనలు యువతను ఉర్రూతలూగించాయి.


చద్దికుండలను తీసుకువస్తున్న మహిళలు

యస్కో భూమి స్వాధీనానికి ఆదేశం

- హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: స్పిన్నింగ్ మిల్లు నిమిత్తం 1991లో యస్కో కంపెనీకి ఇచ్చిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం చెల్లదని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు ధర్మాసనం రద్దు చేసింది. నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలం చెవిరెడ్డిపల్లి గ్రామంలో యస్కో కంపెనీకి 30 ఎకరాల భూమిని ప్రభుత్వం ఇచ్చింది. భూ కేటాయింపు జరిగిన రెండేళ్లలోగా యూనిట్ ఏర్పాటు చేయాలన్న నిబంధనను అమలు చేయకపోవడంతో ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఆ భూమిని తిరిగి కంపెనీకి ఇవ్వాలని గతంలో సింగిల్ జడ్జి ఆదేశించడాన్ని ఏపీ సర్కార్ సవాల్ చేసిన అప్పీల్ వ్యాజ్యాన్ని మంగళవారం తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. తిరిగి ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకోవాలని, భూమి స్థితిగతుల్ని మార్చరాదని ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ జడ్జి వద్ద అనుబంధ పిటిషన్‌ను పునరుద్ధరించి తిరిగి విచారణ కోరేందుకు యస్కో కంపెనీకి ధర్మాసనం అనుమతి ఇచ్చింది.

హోరాహోరీగా టెన్నిస్ పోటీలు

కావలి: కావలి పట్టణంలో జరుగుతున్న డీఆర్ మెమోరియల్ జాతీయ అండర్-16 టెన్నిస్ పోటీలు రెండవ రోజైన మంగళవారం హోరాహోరీగా సాగాయి. బాలుర, బాలికల విభాగాల్లో వేర్వేరుగా సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో మొత్తం 48 మ్యాచ్‌లు జరిగాయి. బాలికల సింగిల్స్‌లో పావని పాటక్(తెలంగాణ), బండారు కుందనశ్రీ (తమిళనాడు), సంజన సిరిమల్ల (తెలంగాణ), సాయిదివ్య బాలాజీ(తమిళనాడు), లక్ష్మీసాహితిరెడ్డి (ఆంధ్రప్రదేశ్), అదితి ఆరీ (తెలంగాణ), అదితి వెంకట కృష్ణన్ (తమిళనాడు), జ్ఞానిత ఆశప్ప(ఆంధ్రప్రదేశ్), సృజన రాయరాల(తెలంగాణ), తనుషితరెడ్డి గాలివేటి (తెలంగాణ), రిద్ది కాకాకర్ల మూడి (తెలంగాణ), సంస్కృతి దామెర (తెలంగాణ), కిరణ్‌రాణి (తమిళనాడు), సాయి రాజేష్ బోయర్(మహారాష్ట్ర), స్మృతి భాషిణి (తెలంగాణ) గెలుపొందారు. అలాగే బాలుర సింగిల్స్ విభాగంలో భూపతి శక్తివేల్ (తమిళనాడు), అర్జున్ రత్నం (తమిళనాడు), శ్రీధర్ కోట(తెలంగాణ), పి.హితేష్ (తమిళనాడు), అమన్ దహియా (హర్యానా), రూపేష్‌కుమార్ వి.ఎస్.(కర్నాటక), ఆదిత్య కుమరేశన్ (తమిళనాడు), హీరక్ వోరా (గుజరాత్), అర్జున్ ప్రేమ్‌కుమార్ (కర్నాటక), సన్నయ్ రాహుల్‌గాంధీ (మహారాష్ట్ర), అభ్యా వేమూరి (తెలంగాణ), జెఫిన్ లూర్థు రాజ్ (తమిళనాడు), మోహిత్ బాంద్రే (గుజరాత్), అనిరుధ్‌కుమార్ (తమిళనాడు), మహ్మద్ ఫిరోజ్ నశ్యమ్ (మహారాష్ట్ర), దీపక్ వయర (ఆంధ్రప్రదేశ్), అమవ్ ప్రధాన్‌జీ (కర్నాటక) గెలుపొందారు.


బాలుర సింగిల్స్ విభాగంలో తలపడుతున్న క్రీడాకారులు

డబుల్స్ విజేతలు

సంస్కృతి దేవర, స్మృతి భాషిణి (తమిళనాడు) జట్టు, తనుషిత రెడ్డి గాలివేటి, నిర్మయి సురపూర్ (తమిళనాడు)జట్టు, సాయి దియా బాలాజీ (తమిళనాడు), యశస్వినీ గౌడ(కర్నాటక) జట్టు, కుందన శ్రీ బండారు, అదితి వెంకటేశన్ (తమిళనాడు) జట్టు, కుషి సంతోష్ ఖాండోజీ, రేష్మ మరూరి (కర్నాటక) జట్టు, లక్ష్మీసాహితిరెడ్డి, జ్ఞానిత ఆశప్ప(ఆంధ్రప్రదేశ్) జట్టు, అమూల్య సుకృత శ్రీ (తమిళనాడు), అనీష సాయి శ్రీ కమ్మ (ఆంధ్రప్రదేశ్) జట్టు, శ్రీచంద్రకళ టెంటు(తమిళనాడు), సంజన సిరిమల్ల (తెలంగాణ) జట్టు, అమవ్ పతాంగే (కర్నాటక), పి.హితేష్ (తమిళనాడు) జట్టు, రుద్ర హిమెన్‌దుభట్, మోహిత్ బాంద్రే (గుజరాత్) జట్టు, వరుణ్ గొలుసుపూడి, ఉద్భవ్ నెర్సు (తెలంగాణ) జట్టు, భూపతి శక్తివేల్, అనిరుధ్ కుమార్ (తమిళనాడు) జట్టు విజయం సాధించాయి.

10 నుంచి జిల్లాలో ఉపరాష్ట్రపతి పర్యటన

నెల్లూరు(పొగతోట): ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు ఈనెల 10 నుంచి 16 వరకు జిల్లాలో పర్యటించనున్నారు. 10న ఆయన వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో నిర్వహించే సంక్రాంతి కార్యక్రమాల్లో పాల్గొంటారు. కాగా ఉపరాష్ట్రపతి జిల్లా పర్యటనకు సంబంధించి కసపర్తిపాడు ప్రభుత్వ పాఠశాల వెనుకవైపు భాగంలో పర్మినెంట్ హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా ఈ నెల 6న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, 8న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు.

తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్

నెల్లూరు(దర్గామిట్ట): తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్ ఉత్పత్తిని సాధించవచ్చని కోట మండలం చిట్టేడుకు చెందిన ఎస్.శ్రీహరి తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాలవెల్లి, ఆర్కిమెడిస్ సూత్రాల ఆధారంగా పాలవెల్లి ఎనర్జీ ద్వారా ఇన్‌పుట్ ఎనర్జీ కంటే ఎక్కువ అవుట్‌పుట్ ఎనర్జీని ఇచ్చి యంత్రాన్ని కనుగొన్నాన్నారు. దీని వల్ల కాలుష్యం ఉండదని, ఇది తరగని శక్తి వనరని తెలిపారు. ఖర్చు కూడా తక్కువ ఉంటుందని, తక్కువ స్థలంలో ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. దాతలు, ప్రభుత్వం సహకరిస్తే ఈ ప్రయోగం చేసి నిరూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.


విలేకరులతో మాట్లాడుతున్న శ్రీహరి

ఎన్‌ఎంసీ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ

నెల్లూరు(బారకాసు): వైద్య రంగంలో రాజకీయ జోక్యానికి అవకాశం కల్పిస్తూ ఏర్పాటు చేసిన నేషనల్ మెడికల్ కమిషన్ చట్టం–2017 (ఎన్ఎంసీ)ను వ్యతిరేకిస్తూ మంగళవారం ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఏసీఎస్సార్ వైద్య కళాశాల శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు పురుషోత్తంరెడ్డి, తనూజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. ఎన్ఎంసీ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లు వల్ల ప్రైవేట్ సంస్థల్లో కనీస సదుపాయాలు లేకున్నా వాటికే ప్రాధాన్యత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు ఎంసీఐ సభ్యులు అవినీతికి పాల్పడుతున్నారని సాకుగా చూపి మెడికల్ కౌన్సిల్‌నే రద్దు చేయడం సరికాదన్నారు. ప్రస్తుతం తీసుకొచ్చిన ఎన్ఎంసీ యాక్ట్–2017లో 28 మంది సభ్యులు ఉంటారని, వారిలో కేవలం ఐదుగురు మాత్రమే వైద్యులని, మిగిలిన వారు ఐఏఎస్‌లు, రాజకీయ నాయకులని, అలాంటి వారికి వైద్య రంగంపై ఎలాంటి అవగాహన ఉండదని ఆరోపించారు. ఆయుష్ డాక్టర్లకు లైసెన్సులు ఇవ్వడాన్ని కూడా వ్యతిరేకించారు. ఎంసీఐను కొనసాగించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ ఉదయ్‌కుమార్, డాక్టర్ అశోక్, డాక్టర్ చంద్రశేఖర్, ఏపీ జూడా నాయకులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



నెల్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మకూరు సీఐ టాస్క్‌ఫోర్స్‌కు అటాచ్

నెల్లూరు(క్రైమ్): విధుల్లో అలసత్వం, కేసులు తారుమారు తదితర ఆరోపణల నేపథ్యంలో ఆత్మకూరు సీఐ షేక్ ఖాజావలిని ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్‌కు అటాచ్‌మెంట్ చేస్తూ ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఆత్మకూరు పట్టణంలో ఇటీవల ప్రభుత్వ అధికారులపై టీడీపీ నేతల దాడులు అధికమయ్యాయి. బాధిత అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోగా టీడీపీ నేతల రాజకీయ ఒత్తిళ్లు, పలుకుబడులకు తలొగ్గి బాధితులపై కేసులు నమోదు చేయడం, అనంతరం బాధితులిచ్చిన ఫిర్యాదులను కౌంటర్ కేసులుగా నమోదు చేయడం, ప్రభుత్వాధికారిపై దాడి చేసిన టీడీపీనేతకు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపివేయడం తదితరాలపై ఇటీవల ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ ఆత్మకూరు పోలీసులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఆత్మకూరు సీఐ ఖాజావలి, ఎస్‌ఐలకు చార్జ్ మెమోలు ఇచ్చిన విషయం విధితమే. వివిధ ఆరోపణల నేపథ్యంలో సీఐ ఖాజావలిని ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్‌కు అటాచ్‌మెంట్ చేస్తూ ఎస్పీ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు.

తల్లిదండ్రులే రియల్ హీరోలు

కొడవలూరు: తల్లిదండ్రులే మన రియల్ హీరోలని నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. కొడవలూరు మండలం నార్తురాజుపాళెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అజీజ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు మన అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తారని, ఆ విషయాన్ని గుర్తుంచుకుని బాధ్యతగా వ్యవహరిస్తే విజయం సొంతం చేసుకోవచ్చని తెలిపారు. సిఫారసులతో ఉద్యోగాలొచ్చే రోజులు పోయాయని, కేవలం ప్రతిభతోనే మంచి ఉద్యోగం సాధించగలమని వివరించారు. అనంతరం ఒరాకిల్, ఐబీఎం, ఎల్‌జీ లాంటి ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పెనబల్లి బాబునాయుడు, డైరక్టర్ ప్రీతమ్‌జ్యోతి, ప్రిన్సిపల్ బి.దత్తాత్రేయశర్మ, టీపీఓ కృష్ణ, ఏఓ రాజు పాల్గొన్నారు.



విద్యార్థులకు పతకాలను అందిస్తున్న దృశ్యం

ఆన్‌లైన్లో జన్మభూమి వివరాలు

• కలెక్టర్ ముత్యాలరాజు


వివరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ముత్యాలరాజు

నెల్లూరు(పొగతోట): జన్మభూమి వివరాలను ఏ రోజుకారోజు ఆన్‌లైన్లో తప్పులేకుండా పొందుపర్చాలని కలెక్టర్ ముత్యాలరాజు నోడల్ అధికారులకు సూచించారు. కలెక్టరేట్లోని సీపీఓ కార్యాలయంలో జన్మభూమి వివరాలను మంగళవారం పరిశీలించారు. నోడల్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్దేశించిన పట్టికలో నమోదు చేయాలన్నారు. అనంతరం సీపీఓ కార్యాలయంలో కంప్యూటర్లో జన్మభూమి వివరాలను పరిశీలించారు. సీపీఓ పీబీకే మూర్తి పాల్గొన్నారు.

ఇలాంటి జన్మభూమి కార్యక్రమాలెందుకు?

నెల్లూరు(సెంట్రల్): ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ఆర్భాటాల కోసం ఏర్పాటు చేసిన ఇలాంటి జన్మభూమి కార్యక్రమాలు ఎవరికి అవసరమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ రూప్‌కుమార్‌యాదవ్ మండిపడ్డారు. నగరంలోని 41వ డివిజన్ మూలాపేట ప్రాంతంలో మంగళవారం జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఇటీవల కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక గ్రీవెన్స్‌ను ఆర్భాటంగా నిర్వహించి, జన్మభూమి కార్యక్రమంలో అందరికీ పక్కాగృహాలు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇస్తామంటూ అర్జీలు తీసుకున్నారని, అయితే వారికి ఎలా న్యాయం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తప్పులతడకలుగా ఉన్న రేషన్‌కార్డులను పంపిణీ చేసేందుకు తీసుకురావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడని, వారి సమస్యలను పరిష్కరించని జన్మభూమి కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఇష్టం లేదని, అందుకే బాయ్‌కాట్ చేశామని చెప్పారు. కార్పొరేటర్ గోగుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా రాపత్తు ఉత్సవాలు



నెల్లూరు(బృందావనం): ధనుర్మాసోత్సవంలో భాగంగా రంగనాయకులపేటలోని శ్రీదేవీ, భూదేవీ సమేత తల్పగిరి రంగనాథస్వామి ఆలయంలో జరుగుతున్న అధ్యయనోత్సవాలను పురస్కరించుకొని రాపత్తు ఉత్సవాలు విశేషంగా జరుగుతున్నాయి. రాపత్తు ఉత్సవాల్లో ఐదో రోజు మంగళవారం స్వామివారు ఉత్తరద్వారం ద్వారా భక్తులకు నేత్రపర్వంగా దర్శనమిచ్చారు. స్వామివారి ఊంజల్‌సేవను విశేషంగా నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు కిడాంబి జగన్నాథాచార్యులు, నిశింద సుదర్శనాచార్యులు ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. ఉభయకర్తగా ఈజెర్ల సుబ్రహ్మణ్యంశెట్టి మనవలు వెంకటరామకృష్ణ, సుగుణకుమార్, పూర్ణ కళాధర్ వ్యవహరించారు. దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ మంచికంటి సుధాకర్‌రావు, ఈఓ జనార్దన్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు పర్యవేక్షించారు.

రూ.282 కోట్లతో మెగా లెదర్ పార్క్


మాట్లాడుతున్న జేసీ ఇంతియాజ్

నెల్లూరు(పొగతోట): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొత్తపట్నం సమీపంలో రూ.282 కోట్లతో మెగా లెదర్ పార్క్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని జేసీ ఇంతియాజ్ పేర్కొన్నారు. తన చాంబర్‌లో కేపీసీఎల్, ఏపీఐఐసీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 537 ఎకరాల విస్తీర్ణంలో మెగా లెదర్ పార్క్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. పారిశ్రామికవాడలో పర్యావరణానికి హాని కలిగించని, ప్రకృతికి క్షేమకరమైన నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాదరక్షలు, సంచులు, పర్సులు, సూట్ కేసులు, దుస్తులను తయారు చేయనున్నారని వివరించారు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. కేపీసీఎల్ జనరల్ మేనేజర్ సంజీవరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఈ ప్రభాకర్‌రెడ్డి సేవలు ఎనలేనివి


ప్రభాకర్‌రెడ్డిని సత్కరిస్తున్న అధికారులు

నెల్లూరు(అర్బన్): పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖలో సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన ప్రభాకర్‌రెడ్డి సేవలు ఎనలేనివని పలువురు కొనియాడారు. ఏపీ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అసోసియేషన్, డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్థానిక పాత జెడ్పీ హాల్లో ప్రభాకర్‌రెడ్డికి వీడ్కోలు, ఆత్మీయ అభినందన సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడారు. అధునాతన సాంకేతిక నైపుణ్యంతో ఎన్నో పేరెన్నికగన్న రోడ్లకు రూపకల్పన చేసిన ప్రభాకర్‌రెడ్డి సేవలు యువ ఇంజినీర్లకు స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం శాఖ రాష్ట్ర చీఫ్ ఇంజినీర్(సీఈ) పద్మజ మాట్లాడారు. పాడేరు లాంటి నక్సల్ ప్రభావిత ఏజెన్సీ ప్రాంతానికి సాధారణంగా విధులు నిర్వర్తించేందుకు ఎవరూ ముందుకు రారని, అయితే ప్రభాకర్‌రెడ్డి స్వయంగా కోరుకొని విధులు నిర్వర్తించడానికి వెళ్లారని గుర్తుచేశారు. ఆయన ఆధ్వర్యంలో నిర్మించిన రోడ్లకు జాతీయ స్థాయిలో అవార్డు వచ్చిందన్నారు. పంచాయతీరాజ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళీకృష్ణ నాయుడు మాట్లాడుతూ.. ఇటీవల ఒక ఏఈ ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే ఇతరుల సహకారంతో రూ.మూడు లక్షలను అందజేశారని కొనియాడారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి దంపతులను గజమాల, శాలువాలతో సత్కరించారు. ఇన్‌చార్జి ఎస్ఈ మహేశ్వరయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ విశ్రాంత రాష్ట్ర ఈఎన్‌సీ రవిబాబు, ఓఎస్డీ పెంచలరెడ్డి, ఇంజినీరింగ్ అసోసియేషన్ల అధ్యక్ష, కార్యదర్శులు బాబూరావు, మున్వర్, సుధాకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సదస్సు జయప్రదానికి పిలుపు



మాట్లాడుతున్న కృష్ణ

నెల్లూరు(వీఆర్సీ సెంటర్): విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల ఆత్మీయ సదస్సును జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ కార్మిక సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కృష్ణ పిలుపునిచ్చారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. సంస్థలో దాదాపు మూడు దశాబ్దాలుగా కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వారు ఈ నెల నాలుగున పురమందిరంలో జరిగే ఆత్మీయ సదస్సుకు హాజరుకావాలని కోరారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు సమాన పనికి సమాన వేతనమివ్వడంలేదని ఆరోపించారు. హక్కుల కోసం ఈ నెల 27న నిర్వహించనున్న సమ్మెకు సంబంధించిన నోటీసును సంస్థ, ప్రభుత్వానికి ఇచ్చామని వివరించారు. కార్యాచరణపై ఆత్మీయ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఐక్యవేదిక నాయకులు హారతి, రామయ్య, హజరత్‌వలీ, చందు, సుమన్, సునీల్, బాబు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

నెల్లూరు(పొగతోట): ఎస్సీ వర్గీకరణ కోసం రెండు రాష్ట్రాల సీఎంలు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మంద పెంచలయ్య డిమాండ్ చేశారు. మంద కృష్ణమాదిగకు మద్దతుగా కలెక్టరేట్ ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం దీక్ష చేపట్టారు. నాయకులు మల్లికార్జున మాదిగ, సురేంద్ర మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీల ఆవిష్కరణ



నెల్లూరు(బృందావనం): నగరంలోని టీబీఎస్ కల్యాణసదన్‌లో సర్వేపల్లి చారిటబుల్ ట్రస్ట్, సర్వేపల్లి రాధాకృష్ణన్ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి మాట్లాడారు. సర్వేపల్లి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సర్వేపల్లి రామ్మూర్తి, ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. మాజీ కౌన్సిలర్, ప్రముఖ డాక్టర్ మూర్తి, ఆచార్య ఆదిత్య, వల్లకవి వెంకటసుబ్బారావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, చెన్నై హాస్పిటల్స్ ఇన్నర్‌వేషన్ సెంటర్ అధినేత రమేష్, జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి అధ్యక్షుడు గుడ్డదొన వాసుదేవరావు, సర్వేపల్లి రాధాకృష్ణన్ బ్రాహ్మణ సంఘం కార్యదర్శి సర్వేపల్లి శివకుమార్, సర్వేపల్లి చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి సర్వేపల్లి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు

ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఆండాళ్ గోష్ఠి

నెల్లూరు(బృందావనం): ధనుర్మాసాన్ని పురస్కరించుకొని పప్పులవీధిలోని ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం సాయంత్రం ఆరు గంటలకు ఆండాళ్‌గోష్ఠి తిరుప్పావై ప్రవచనం జరగనుందని నిర్వాహకులు ఐతా రామచంద్రరావు, పాదర్తి బాలాజీ మంగళవారం తెలిపారు. ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం, జై శ్రీరామ హనుమాన్ భక్తబృందం, ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన కోలాట భజన మండలి ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుందని చెప్పారు.

రౌండ్ టేబుల్ సమావేశం

నెల్లూరు(బృందావనం): నెల్లూరుకు మంజూరైన ప్రాంతీయ కేన్సర్ సెంటర్‌ను విశాఖపట్నానికి తరలించడాన్ని వ్యతిరేకిస్తూ పురమందిర ప్రాంగణంలోని వర్ధమాన సమాజ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం సాయంత్రం ఐదు గంటలకు జరగనుందని నిర్వాహకుడు సుధీర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారని చెప్పారు.

ఉత్సాహంగా జన్మభూమి సంక్రాంతి సంబరాలు

నెల్లూరు(బృందావనం): ఆర్టీసీ బస్‌స్టేషన్ సమీపంలోని ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో మంగళవారం రాత్రి ఐదో విడత జన్మభూమి–సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. జేసీ 2 వెంకటసుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. భాషా సాంస్కృతిక శాఖ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. టైగర్ మహమ్మద్ ఇంద్రజాల ప్రదర్శనను నిర్వహించారు. జిల్లా కల్చరల్ కో ఆర్డినేటర్ దోర్నాల హరిబాబు, సమాచార, పౌరసంబంధశాఖ డీడీ లాల్‌జాన్, ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల ప్రిన్సిపల్ మద్దెల సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు


నాగార్జున (ఫైల్)

నెల్లూరు(క్రైమ్): ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటనపై మూడోనగర పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు.. సంతపేట కట్టెంపూడివారి వీధిలో ప్రసాదరావు కుటుంబం నివాసముంటోంది. ఆయనకు ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమారుడు నాగార్జున అలియాస్ నాగు డిసెంబర్ 31వ తేదీ బజారుకి వెళ్తొస్తానంటూ తన భార్య భార్గవికి చెప్పి ఇంటి నుంచి బయటకొచ్చారు. అదే రోజు రాత్రి 12 గంటల ప్రాంతంలో భార్యకు ఫోన్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పి పని ఉందని తర్వాత వస్తానని చెప్పారు. ఈ నెల ఒకటో తేదీ వరకు ఇంటికి రాలేదు. కుటుంబసభ్యులు అతని మొబైల్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ అని వచ్చింది. దీంతో భార్య, కుటుంబసభ్యులు నాగు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆచూకీలభ్యం కాకపోవడంతో మంగళవారం మూడోనగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై వెంకటేశ్వర్లురాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?




యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల



సరూప త్రిభుజాలు

సమస్యలు-సమాధానాలు

1. 4 మీటర్లు, 6 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు 25 మీటర్ల దూరంలో నిటారుగా ఉన్నాయి. మొదటి స్తంభం కొనను రెండో స్తంభం పాదంతో, రెండో స్తంభం కొనను మొదటి స్తంభం పాదంతో కలిపే రేఖల ఖండన బిందువు భూమి నుంచి ఎంత ఎత్తులో ఉంది?



జ. రెండు స్తంభాల ఎత్తులు AB = 4 మీ, CD = 6 మీ. అనుకోండి. భూమి నుంచి ఖండన బిందువు ఎత్తు PQ= z మీ. అనుకుంటే

ΔPQB, ΔCDBల్లో $\angle B = \angle B$ (ఉమ్మడి కోణం)

$\angle BQP = \angle BDC = 90^\circ$

కో.కో. నియమం ప్రకారం

ΔPQB ~ ΔCDB అవుతుంది.

అప్పుడు

$\frac{BQ}{BD} = \frac{PQ}{CD} = \frac{z}{6}$ —— (1) ఇదేవిధంగా

ΔPQD~ΔABD

అని చూపొచ్చు. అప్పుడు

$\frac{QD}{BD} = \frac{PQ}{AB} = \frac{z}{4}$ —— (2)


1, 2 లను కలిపితే $\frac{BQ}{BD} + \frac{QD}{BD} = \frac{z}{6} + \frac{z}{4}$

$\Rightarrow \frac{BQ+QD}{BD} = z\left(\frac{1}{6}+\frac{1}{4}\right)$

$\Rightarrow \frac{BD}{BD} = z\left(\frac{2+3}{12}\right) \Rightarrow 1 = z\left(\frac{5}{12}\right)$

$\Rightarrow z = \frac{12}{5} \times 1 = 2.4$ మీ.


■ **గమనిక:** ఈ సమస్యను పోలి ఉన్న సమస్య.. AB, CD, PQలు BDకి గీసిన లంబాలు AB=x, CD= y, PQ=z అయితే $\frac{1}{x}+\frac{1}{y}=\frac{1}{z}$ అని చూపండి అనే సమస్యతో పోలి ఉంటుంది.




2. ΔABCలో DE||BC, $\frac{AD}{DB} = \frac{3}{4}$, AC=15 సెం.మీ., అయితే AE విలువ ఎంత?

3. ΔABCలో DE||BC, AD= 4x–3, AE=8x–7, BD= 3x–1, CE= 5x–3 అయితే x విలువ కనుగొనండి.

4. కింది పటంలో AB||CD||EF, AB = 7.5 సెం.మీ. DC = y సెం.మీ., EF = 4.5 సెం.మీ., BC = x సెం.మీ. అయితే x, y విలువలు కనుగొనండి.



5. కింది పటంలో A, B, Cలు వరుసగా OP, OQ, ORలపై బిందువులు. AB||PQ, AC||PR అయితే BC||QR అని చూపండి.



పైథాగరస్ సిద్ధాంతం (బౌధాయన సిద్ధాంతం)


'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీద వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం.'

విపర్యయంగా 'ఒక త్రిభుజంలో ఒక భుజం మీది వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానమైతే అది లంబకోణ త్రిభుజం.'

లంబకోణ త్రిభుజం ΔABCలో

∠B =90⁰ అయితే..


$(AC)^2 = (AB)^2+(BC)^2$



మాదిరి ప్రశ్నలు

1. 5 మీటర్లు, 12 మీటర్ల ఎత్తున్న రెండు స్తంభాలు నిటారుగా ఒక చదునైన నేలపై ఉన్నాయి. భూమిపై ఆ రెండు స్తంభాల అడుగు భాగాల మధ్య దూరం 12 మీటర్లు అయితే ఆ రెండు స్తంభాల పై భాగాల మధ్య దూరం ఎంత?

జ.



AB, CD రెండు స్తంభాలు అనుకుంటే..

దత్తాంశం ప్రకారం AB = 5 మీ., CD = 12 మీ.

నేలపై స్తంభాల మధ్య దూరం CD = 24 మీ.

పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం AC = x మీ. అనుకుంటే..

పటం నుంచి AE = 24 మీ.,

CE = CD–DE =12 – 5 = 7 మీ.


లంబకోణ త్రిభుజం ΔAECలో పైథాగరస్ సిద్ధాంతం ప్రకారం

$x^2 = 24^2 + 7^2 \Rightarrow x^2 = 24^2 + 7^2$

$\Rightarrow x^2 = 625 \Rightarrow x = 25$

∴ పైభాగంలో రెండు స్తంభాల మధ్య దూరం = 25 మీ.

2. లంబకోణ త్రిభుజం ABCలో లంబకోణ శీర్షం C వద్ద ఉంది. P, Qలు వరుసగా AC, BCలపై ఉన్నాయనుకోండి. అయితే $AQ^2+BP^2= AB^2+PQ^2$ అని చూపండి.



జ. లంబకోణ త్రిభుజాలు ΔACQ, ΔPCB ల నుంచి

$(AQ)^2=(AC)^2 + (QC)^2$,

$(BP)^2 = (BC)^2 + (CP)^2$


$\Rightarrow (AQ)^2 + (BP)^2 = [(AC)^2+(QC)^2] + [(BC)^2+ (CP)^2] =$

$[(AC)^2+(BC)^2] + [(QC)^2+(CP)^2]$

$= AB^2 + PQ^2$

(∵ లంబకోణ త్రిభుజం ABC, PQC ల నుంచి $AB^2= AC^2+BC^2$, $PQ^2= PC^2+ QC^2$)

3.



పై రాంబస్‌లోని రెండు కర్ణాలు వరుసగా 24 సెం.మీ., 10 సెం.మీ. అయితే దాని భుజం పొడవు కనుక్కోండి.

జ. రాంబస్‌లో కర్ణాల వర్గాల మొత్తం.. భుజాల వర్గాల మొత్తానికి సమానం. అంటే..

$(AC)^2+(BD)^2 =$

$(AB)^2+(BC)^2+ (CD)^2 +(DA)^2$

రాంబస్‌లో AB= BC= CD=DA కాబట్టి

$(AC)^2+(BD)^2=$

$(AB)^2+(AB)^2+(AB)^2+(AB)^2 = 4AB^2$

$\Rightarrow (24)^2+(10)^2= 4(AB)^2$


$\Rightarrow 576+100 = 4(AB)^2$

$\Rightarrow 676 = 4(AB)^2 \Rightarrow 169 = (AB)^2$

∴AB = 13 సెం.మీ.

4. 5 సెం.మీ., 12 సెం.మీ., 13 సెం.మీ. భుజాల పొడవులుగా ఉన్న త్రిభుజం ABCలో 13 సెం.మీ. పొడవు ఉన్న భుజానికి దాని ఎదుటి శీర్షం నుంచి గీచిన లంబం పొడవు కనుక్కోండి.

జ. 5, 12, 13 సెం.మీ. భుజాల పొడవులుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుంది. $(\because 13^2 = 5^2 +12^2)$



AB =13 సెం.మీ., BC = 5 సెం.మీ.,

AC=12 సెం.మీ. అయినట్లు ABC ఒక లంబకోణ త్రిభుజం అనుకోండి.

13 సెం.మీ. పొడవున్న భుజానికి



గీసిన లంబం CD = p సెం.మీ. అనుకోండి.

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి × ఎత్తు

$=\frac{1}{2}\times BC \times AC = \frac{1}{2}\times 5\times 12 = 30cm^2$

ΔABC వైశాల్యం$=\frac{1}{2}$ భూమి×ఎత్తు

$=\frac{1}{2}\times AB\times CD = \frac{1}{2}\times 13\times p$


$\Rightarrow \frac{1}{2}\times 13\times p = 30 \quad \Rightarrow p = \frac{60}{13}$

= 4.6 సెం.మీ. (సుమారుగా)

5. కింది పటం నుంచి


i) pc= ab,

ii) $\frac{1}{p^2} = \frac{1}{a^2} + \frac{1}{b^2}$ అని చూపండి.



6. ఒక సమబాహు త్రిభుజంలో భుజాల వర్గాల మొత్తానికి 3 రెట్లు, ఆ త్రిభుజం మధ్య గతాల వర్గాల మొత్తానికి 4 రెట్లకు సమానమని చూపండి.

7. లంబకోణ త్రిభుజం ΔABCలో $\angle B = 90^\circ$ AD, CEలు మధ్యగత రేఖలు AC= 5 సెం.మీ., $AD = \frac{3\sqrt{5}}{2}$ అయితే CE విలువ కనుక్కోండి.



8. (a–1) సెం.మీ. 2√a సెం.మీ. (a+1) సెం.మీ. భుజాలుగా ఉన్న త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా?

9. 5 మీ, 12 మీ, 13 మీ. భుజాలుగా గల త్రిభుజం లంబకోణ త్రిభుజం అవుతుందా? కారణాలు చెప్పండి.

Affixation is the process of adding..



R. Srinivasa Rao
Senior Faculty,
Hyderabad



డీఎస్సీ
ఇంగ్లిష్
ప్రత్యేకం

AFFIXATION

An affix is used to alter the meaning or form of a word. It can be either a Prefix or a Suffix.


Definition: Affixation is the process of adding a morpheme - or affix - to a word to create either a different form of that word or a new word with a different meaning.

The two primary kinds of 'Affixation' are prefixation, the addition of a prefix, and suffixation, the addition of a suffix, while clusters of affixes can be used to form complex words.

Prefixes: A prefix is a letter or group of letters attached to the beginning of a word that partly indicates its meaning.

Prefix	*Meaning*	*Examples*
A	Not	Amoral, Apolitical, Atypical
Anti	Against, Opposite of	Antiseptic, Anti-American, Antinuclear, Anti climax, Antiaircraft, Antibody
Bi	Two	Bicycle, Bisect, Bilingual
Co	With, Together	Copilot, Co-worker, Coexist, Co-author
De	Down, Off	Devalue, Deactivate, Degrade, Delink
Dis	Opposite of	Ddisappear, Disagreeable, Disbar, Disagree, Dislike, Disobey
En	Put into, Cover with	Enclose, Entangle, Enslave, Encase
Ex	Former	Ex-president, Ex-serviceman
Hyper	Over, More, Beyond	Hyperactive, Hypersensitive, Hypercritical
Il, Im, In, Ir	Not, Without	Illegal, Illogical, Immoral, Immeasurable, Inconsiderate, Incurable, Irresponsible
Omni	All, Every	Omnivorous, Omniscient, Omnipotent, Omnipresent
Post	After	Postmortem, Posterior, Postscript
Tri	Three	Tricycle, Triangle, Triathlon
Over	Too much, Across	Over-confident, Over-populated
Un	Opposite	Unhappy, Unfair, Untrue
Vice	Next in rank	Vice-president, Vice-principal, Vice-chancellor, Vice-admiral

Note: The difference between prefixes and suffixes is that while prefixes do not change word class (noun to verb or adjective to noun) etc. suffixes mostly change the word class.



Previous and Model Questions

1. Identify the correct suffix for the words given below: *(AP TET - 2015)*

Word	*Suffix*
(a) Doubt	(i) ness
(b) High	(ii) ful
	(iii) ment

1) (a)-(ii), (b)-(iii)
2) (a)-(iii), (b)-(ii)
3) (a)-(ii), (b)-(i)
4) (a)-(iii), (b)-(iii)

A: (3) Doubtful, Highness.

EXERCISE - I

1. Identify the correct suffixes for the words given below:

Word	*Suffix*
(a) Remark	(i) ise
(b) Discover	(ii) let
(c) Book	(iii) ify
(d) Popular	(iv) able
(e) Pure	(v) y

1) (a) - (ii), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (v)
2) (a) - (iv), (b) - (i), (c) - (ii), (d) - (iii), (e) - (v)
3) (a) - (iv), (b) - (v), (c) - (ii), (d) - (i), (e) - (iii)
4) (a) - (iv), (b) - (i), (c) - (v), (d) - (iii), (e) - (ii)

A: (3)

EXERCISE - II

1. Identify the correct suffixes for the words given below.

Word	*Suffix*
(a) Virtue	(i) ize
(b) Love	(ii) ive
(c) Terror	(iii) able
(d) Abuse	(iv) ful
(e) Thank	(v) ous

1) (a) - (v), (b) - (iii), (c) - (iv), (d) - (i), (e) - (ii)
2) (a) - (v), (b) - (iii), (c) - (i), (d) - (ii), (e) - (iv)
3) (a) - (iii), (b) - (iv), (c) - (i), (d) - (ii), (e) - (v)
4) (a) - (iii), (b) - (v), (c) - (i), (d) - (iv), (e) - (ii)

A: (2)

Suffixes: A suffix is a letter or group of letters added at the end of a word to make a new word.

1. The following adjectives get converted into nouns by adding certain suffixes which change the word class of the basic word.

Adjective	*Suffix*	*Noun*
Free	-dom	Freedom
Wise	-dom	Wisdom
Important	-ance	Importance
Permanent	-ence	Permanence
False	-hood	Falsehood
Active, Civil, Human, Real	-ity	Activity, Civility, Humanity, Reality
Dark, Happy, Mad	-ness	Darkness, Happiness, Madness
Hard	-ship	Hardship
Long, Strong	-th	Length, Strength

2. Here are some examples of a verb getting converted into a noun.

Verb	*Suffix*	*- Noun*
Leak	-age	Leakage
Shrink	-age	Shrinkage
Waste	-age	Wastage
Arrive, Refuse	-al	Arrival, Refusal
Accept, Appear	-ance	Acceptance, Appearance
Assist, Inhabit	-ant	Assistant, Inhabitant
Build, Meet, Teach	-ing	Building, Meeting, Teaching

3. Here are a few examples of a noun forming a new word which is also a noun.

Noun	*Suffix*	*Noun*
King	-dom	Kingdom
History	-ian	Historian
Hero	-ism	Heroism
Drama, Motor	-ist	Dramatist, Motorist

4.

Adjective	*Suffix*	*Verb*
Cheap, Deep, Sharp	-en	Cheapen, Deepen, Sharpen
Just, Pure	-ify	Justify, Purify

5.

Noun	*Suffix*	*Verb*
Length	-en	Lengthen
Strength	-en	Strengthen
Class	-ify	Classify
Apology	-ise	Apologise

6.

Noun	*Suffix*	*Adjective*
Comfort	-able	Comfortable
Culture	-al	Cultural
Element	-ary	Elementary
Point	-end	Pointed
Gold	-en	Golden
Beauty	-ful	Beautiful
Help	-ful	Helpful
Sense	-ible	Sensible

7.


Verb	*Suffix*	*Adjective*
Read	-able	Readable
Resist	-ant	Resistant
Digest	-ible	Digestible
Prohibit	-ive	Prohibitive

8.


Adjective	*Suffix*	*Adverb*
Happy	-ly	Happily
Foolish	-ly	Foolishly
Melodious	-ly	Melodiously
Great	-ly	Greatly
Artistic	-ly	Artistically

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన కింద ఇచ్చిన బొమ్మల పేర్ల మొదటి అక్షరాలను వాటి పైన ఉన్న ఖాళీ గళ్లలో రాయండి. పక్కనే ఉన్న కొంగ పేరు ఇంగ్లీషులో వస్తుంది. కనుక్కోండి. →




కనుక్కోండి

గుర్తించండి


కింద మధ్యలో ఉన్న రంగుల బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి. ↓





పైన ఉన్న A కింద ఉన్న Z దగ్గరకు వెళ్లాలి. దారి చూపండి.

కింద ఇచ్చిన గుడ్డులోనుంచి వస్తున్న బాతు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



నాన్నా చెప్పవా

సౌర మండలానికి అవతల అన్నీ పెద్ద గ్రహాలే ఉంటాయా?




మన సౌరమండలంలో సూర్యుని చుట్టూ నిర్దిష్ట కక్ష్యలలో పరిభ్రమిస్తూ 8గ్రహాలు, 166కు పైగా ఉపగ్రహాలు, కొన్ని మరుగుజ్జు గ్రహాలు, కొన్ని వేల కోట్ల సంఖ్యలో ఆస్టరాయిడ్లు, తోక చుక్కలు, ఉల్కలు వంటి ఖగోళ నిర్మాణాలు, ఇంకా అపారమైన నక్షత్ర ధూళి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. మన సౌరమండలానికి వెలుపల కూడా ఇతర నక్షత్రాల వద్ద ఇలాంటి ఖగోళ నిర్మాణాలు ఉండి ఉండవచ్చునని అంచనా వేసిన శాస్త్రజ్ఞులు, ఆ దిశగా, అంటే అలాంటి వాటి ఉనికిని కనుగొనే దిశగా తమ ప్రయత్నాలను ఏనాడో మొదలుపెట్టారు.

1995లో తొలిసారిగా సౌరమండలానికి వెలుపల వేరే నక్షత్రం చుట్టూ తిరిగే ఒక గ్రహాన్ని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. దీనికి '51 Pegasi B' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా వేరే నక్షత్రాల చుట్టూ పరిభ్రమించే అలాంటి 200కు పైగా గ్రహాలను శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. అయితే ఇటీవల కనుగొన్న ఒక గ్రహాన్ని తప్పించి మిగతా వాటినన్నింటినీ పరోక్ష పద్ధతిలోనే కనుగొనడం జరిగింది. ఒక నక్షత్రం చుట్టూ పరిభ్రమించే ఒక గ్రహం దాని పరిభ్రమణంలో భాగంగా అప్పుడప్పుడూ ఆ నక్షత్రానికి అడ్డుగా వచ్చి, దాని కాంతిని కొంచెం మందగింప జేస్తుంది. సరిగ్గా దీనిని, ఇలాంటి మరి కొన్ని కారణాలను ఆధారంగా చేసుకునే శాస్త్రజ్ఞులు ఇతర నక్షత్రాలకు సంబంధించిన గ్రహాలను కనుగొంటున్నారు.

ఇప్పటి వరకు శాస్త్రజ్ఞులు కనుగొన్న ఇతర నక్షత్రాల గ్రహాలన్నీ మన గురుగ్రహం, లేదా అంతకన్నా ఎంతో పెద్దగా ఉండడం విశేషం. ఇటీవల శాస్త్రజ్ఞులు ప్రత్యక్ష పద్ధతిలో (ఫొటోల ద్వారా) కనుగొన్న ఓ గ్రహం మన గురుగ్రహం అంత పెద్దగా ఉండటమే గాక, దీనికి 8 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశితో వుంది.

ఏ నక్షత్రానికి చెందిన గ్రహాలైనా, మన సౌరమండలానికి చాలా దూరంగా (కొన్ని వేల కోట్ల మైళ్ళు) ఉండే కారణంగా కేవలం భారీ సైజులోను,, అధిక ద్రవ్యరాశితోను వుండే గ్రహాలు మాత్రమే మన కంటపడుతున్నాయని, మన సాంకేతిక విజ్ఞానం మరింత అభివృద్ధి చెందినప్పుడు సుదూర ప్రాంతాలలో ఉండే చిన్న చిన్న గ్రహాలను కూడా కనిపెట్టడానికి వీలవుతుందని శాస్త్రజ్ఞులు అంటున్నారు.

కింద ఉన్న రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





జవాబులు: కనుక్కోండి: Flamingo గుర్తించండి: F



Praja Sankalpa Yaatra

అన్నను చూడాలని..


ఆయిల్ ట్యాంకర్‌పైకి ఎక్కిన అభిమానులు

అభిమాన రథం


బస్సుపై నుంచి అభివాదం చేస్తూ..

కొండంత సంతోషం


వాల్మీకిపురం సమీపంలో...

గూడు కట్టిన ఆప్యాయత


జననేతను చూసేందుకు భవనంపైకి చేరుకున్న ప్రజలు


వెల్లివిరిసిన ఆనందం..


అవ్వకు ఓదార్పు..



భరోసానిస్తూ..


బాదంపప్పను స్వీకరిస్తూ..


ఊరికి పండగొచ్చింది.. వాల్మీకిపురంలో స్వాగత తోరణాలు


ధైర్యాన్నిస్తూ..

బ్రహ్మరథం.. వాల్మీకిపురంలో రాష్ట్ర ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అపూర్వ స్వాగతం పలుకుతున్న ప్రజలు, అభిమానులు



అలుపెరుగని అడుగులు

ఉద్యోగ భద్రత లేని ఉపాధ్యాయులు
వేతన అగచాట్లతో సంఘమిత్రలు
గిట్టుబాటు ధరలేని రైతులు
హంద్రీ–నీవా కోసం ఎదురు చూస్తున్న జనాలు
జననేతను కదిలించిన పదమట అంశాలు

అలుపెరుగని యాత్రలో..
50 రోజుల ప్రయాణంలో..
700 కిలోమీటర్లు దాటిన తరుణంలో..
జనం అడుగడుగునా నీరాజనాలు పలికారు.
ప్రజాసంకల్ప యాత్రికుడు జగన్‌మోహన్‌రెడ్డికి
మంగళవారం బ్రహ్మరథం పట్టారు.


పూలవాండ్లపల్లె శివారులో వినతులు అందుకుంటూ..


అన్నయ్యతో ఆత్మీయ సెల్ఫీ


సమస్యలు తెలుసుకుంటున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

అన్నదాత నవ్వాలి..
కాశీరావు పేటలో జననేత వెంట నడుస్తున్న రైతన్న

ఆనంద హేల


వాల్మీకిపురం సమీపంలో అభిమానుల సందడి

మమతానురాగం


జగనన్నను కలసిన అక్కాచెల్లెమ్మలు


ఆత్మీయ స్పర్శ.. జననేతతో కరచాలనం చేస్తూ..


అన్నొస్తున్నాడని.. వాల్మీకిపురంలో స్వాగతం పలికేందుకు నిరీక్షణ

కష్టాలు తెలుసుకుంటూ..


వాల్మీకిపురంలో సమస్యలు విన్నవిస్తున్న సోదరి

తీపి జ్ఞాపకం


జననేతతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

అక్షర స్వాగతం


అన్నయ్యకు పూల స్వాగతం

ఆత్మీయ పలకరింపు


కాశిరావుపేటలో అక్కాచెల్లెమ్మలను పలుకరిస్తూ..

హద్దులు దాటిన అభిమానం


జననేతతో కర్ణాటక రాష్ట్ర బస్సు కండక్టర్

ఉద్యోగ భద్రత కల్పించాలి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలల్లో (ఏపీఆర్ఎస్) కాంట్రాక్టు రిసోర్స్ టీచర్స్ (సీఆర్‌టీ)గా పనిచేస్తున్న ఉపాధ్యాయుల్ని క్రమబద్ధీకరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వాల్మీకిపురానికి చెందిన అరుణకుమారి, సోఫియాబేగం తదితరులు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా వాల్మీకిపురం వద్ద వారు ఆయనను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్‌టీలకు బేసిక్ వేతనాలు ఫిక్స్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో ఉన్న 76 గురుకుల పాఠశాలల్లో 236 మంది సిబ్బంది 2001 నుంచి సీఆర్‌టీలుగా పనిచేస్తున్నారని, తమను రెగ్యులరైజ్ చేయడానికి ప్రభుత్వం చొరవ చూపడం లేదని వాపోయారు.– చిత్తూరు అర్బన్



జననేతను చూడాలని..

వాల్మీకిపురంలో సురేష్‌కు చిన్న హోటలే జీవనాధారం. రెండు నెలల క్రితం మధుమేహ వ్యాధి ఎక్కువ కావడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు అతన్ని బెంగళూరులోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే పరిస్థితి విషమించడంతో అతని కుడికాలును వైద్యులు తొలగించారు. అక్కడే చికిత్స పొందుతున్న సురేష్‌కు మంగళవారం తమ ఊర్లోకి జననేత వస్తున్నారని తెలిసింది. ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డిని చూడాలని నిశ్చయించుకున్నాడు. కుటుంబ సభ్యులపై ఒత్తిడి పెంచి సోమవారమే ఇంటికి చేరుకున్నాడు. జగనన్నను కలిసి తన ముచ్చట తీర్చుకున్నాడు. ఇది తన జీవితంలో చిరకాలం గుర్తుండిపోతుందని సంతోషం వ్యక్తం చేశాడు.



దేశయ్య సంతోషం!

''నేను పుట్టు గుడ్డివాడిని. జనాల బాధల్ని తెలుసుకునేందుకు ఎక్కడి నుంచో జగనన్న వస్తా ఉండాడని తెలుసుకున్నా. ఆయన్ను ఎట్టా చూడలేను. కనీసం ఆ సామి గొంతు వింటే సాలనుకున్నా. కానీ అన్న నన్ను తాకినాడు. నాతో మాట్లాడినాడు. నా బాగోగులు అడిగినాడు. ఇంతకన్నా ఏం కావాలి సామీ..'' అంటూ వాల్మీకిపురానికి చెందిన దేశయ్య తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ఆయన తన పిన్ని ఈశ్వరమ్మతో కలిసి రోడ్డు పక్కన నిలబడి జననేత కోసం ఎదురు చూస్తున్నాడు.. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా అటువైపు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి తన దగ్గరకు వచ్చి హత్తుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడంతో ఆయన పట్టరాని ఆనందానికి లోనయ్యారు.



పరిహారం ఇవ్వలేదన్నా

''అన్నా.. మాకుండేదే 30 గుంటలు. పొలాల్లో రోడ్డు వేయాలి.. భూములు తీసుకుంటామని అధికారులు నోటీసులిచ్చారన్నా. భూమికి ఎంత పరిహారం ఇస్తారు.. ఎప్పుడిస్తారు..? అని కూడా చెప్పలేదు..'' అంటూ మదనపల్లె రూరల్ మండలంలోని అండవారిపల్లెకు చెందిన సుజాత తదితరులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. పూలవాండ్లపల్లె సమీపంలో వారు జననేతను కలిశారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పంట పొలాలు తీసుకుంటున్నారని, దీనికి ప్రత్యామ్నాయంగా తమకు మరెక్కడైనా భూములతో పాటు పరిహారం కూడా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.



ఊరి చివరనే పూరిపాకలు

'సామీ మాది ఊరి బయట ఉన్న ఎస్సీ కాలనీ. పదిహేనేళ్లకు పైగా ఇక్కడే ఉన్నాం. రోడ్లు లేవు. నీళ్లు రావు. చాలా మందికి సొంతిళ్లు కూడా లేవు' అంటూ మదనపల్లె రూరల్‌కు చెందిన సుగుణ ఇతర మహిళలు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించుకున్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తమ ఊరి చివర వేచి ఉన్న మహిళల్ని జగన్‌మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. కొంత దూరం ఆయనతో కలసి నడిచిన మహిళలు గ్రామంలోని సమస్యల్ని వివరించారు. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించాలన్నారు.

